




# ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 31

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 01, ఫిబ్రవరి 2025 16 పేజీలు


# ఆశలు అడియాశలేనా?

**భువనగిరి, ప్రభాతవార్త :** గత కొంతకాలంగా ఊరిస్తూ వచ్చిన రైతు భరోసా పథకం కొన్ని గ్రామాలకే ప్రస్తుతం పరిమితం అయ్యింది. వాస్తవంగా గత అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు బంధు స్థానంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేసి ఎకరాకు రూ.5వేల నుంచి 7500లకు పెంచి సీజన్‌కు ముందే పెట్టుబడి అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ఎకరాకు రూ.6వేలు పెంచుతూ రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించే పనిలో అధికార యంత్రాంగం కసరత్తు చేసింది. ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం నాలుగు పథకాల అమలులో భాగంగా రైతు భరోసా పథకానికి మరింత చేయూత ఇచ్చింది.

**ఊగిసలాటలో రైతు భరోసా**

**ఉసూరుమంటున్న అన్నదాతలు**

2 లో..







2 లో..

# స్థానిక సమరం.. తప్పదు

**పాజిటివ్ కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**సబ్ కమిటీకి అందజేయనున్న కులగణన నివేదిక**

**ఫిబ్రవరి 5 తర్వాత స్పష్టత ఇవ్వనున్న ప్రభుత్వం**

**గ్రామాల్లో రాజకీయ పక్షాల హడావుడి**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం తో పలువురు హైకోర్టును ఆశ్రయిం చారు. హైకోర్టులో 2023 మార్చిలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాకలైంది. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చడం లేదని పిటిషన్ దాఖలు కావడం తో హైకోర్టు సైతం మూడు వారాల్లో పాజిటివ్ కౌంటర్ వేయాలని ప్రభు త్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చక తప్పదు. ప్రభుత్వం కూడా ఈ మేరకు సమాయత్తమ వుతుంది. ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు, తేదీని వెల్లడించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచా రణ మార్చి ఐదుకు వాయిదా వేసింది. దీంతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టింది. ఫిబ్రవరి నెలాఖరు లోగా లేదా మార్చి మూడో వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యే లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 2న కుల గణన నివేదిక సబ్ కమిటీకి అందజేయనున్నారు. ఫిబ్రవరి 5న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఉప సంఘం నివేదిక బీసీ రిజర్వేషన్ల పెంపు డేడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులపై చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 6 ,7 తేదీలలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. రెవెన్యూ మండలాల పరిధి స్థాయికి తగినట్లుగా మండల ప్రజా పరిషత్ ల పునర్విభజన చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క ఎంపీటీసీ స్థానంలో 3000 నుంచి 4 వేల మధ్య జనాభా ఉండేలా రూపకల్పన చేయాలని

# 10 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఏ.యస్.ఐలుగా పదోన్నతి

**పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 31

పదోన్నతి పొందిన యస్.ఐ లకు పదవితో పాటు



2వ పేజీలో...

# నెలల తరబడి ఆగుతున్న వేతనాలు

**నిరసన బాటలో చిరుద్యోగులు**

**కనికరం చూపని అధికార యంత్రాంగం**

దినం పనిచేస్తే పూట గడవని చిరు ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు నిలిచిపోతుండడంతో అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొన్నది .గత రెడు దశాబ్దాలుగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ జీవన పోరాటం కొనసాగిస్తున్న ఈజిఎస్ సిబ్బందికి గత మూడు మాసాలుగా వేతనాలు చెల్లింపులు నిలిచిపోయాయి



16వ పేజీలో...

## స్థానిక సమరం తప్పదు

**(మొదటి పేజీ తరువాయి..)**

సూచించారు. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను కార్వింగ్ చేయాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో ఎంపీటీసీ స్థానాల ముసాయిదా ప్రచురించి ఫిబ్రవరి 3న తుది ప్రచురణ చేయాలని ఆదేశించారు. కొత్త జిల్లాల ప్రకారం జడ్పిటిసిలు రెవెన్యూ మండలాలకు అనుగుణంగా ఎంపీటీసీల స్థానాలు పునర్విభజన ఉండాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీల విలీనం అయిన నేపథ్యంలో ఎంపిటిసి స్థానాలు ప్రభావితమైన చోట పక్కనే ఉన్న స్థానాలతో సర్దుబాటు చేయాలని లేని పక్షంలో కొత్త ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓటర్ల జాబితాలను విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. పోటీ చేసే సర్పంచులకు , వార్డు సభ్యులకు సంబంధించి గుర్తులను సిద్ధం చేసింది. బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసింది. ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తుంది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, 23 మండలాలు, 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు 31 జడ్పిటిసిలు 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1749 గ్రామపంచాయతీలు 71 జడ్పిటిసిలు 762 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రిజర్వేషన్ల పెంపుపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం ఖాయమైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలు జరుగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తికాగానే స్థానిక సమరం ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**-రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించాలి**

**-నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి**

**-కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యుజిసి ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలి**

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు**



**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తొక్కడడానికి యు జి సి ప్రతిపాదనను తీరలేపిందని, యూజీసీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తున్నామని అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు కోరారు. శుక్రవారర పోచంపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభల సందర్భంగా వేలాది మంది విద్యార్థులతోటి భారీ ప్రదర్శన నిర్వహించి , బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తుంగలో తొక్కడడానికి యూనివర్సిటీలో యుజిసి ప్రతిపాదనను తీరలేపిందని, ఈ ప్రతిపాదన వల్ల రాష్ట్ర యూనివర్సిటీల పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో వెళుతుందని రాష్ట్ర ప్రభుత్వాల యొక్క హక్కులను కాలయాపన చెందుతుందని, ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, యూనివర్సిటీ యొక్క పూర్తి అధికారం కేంద్రం చేతుల వెళుతుంది, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది, శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధంగా అవలంబిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజాపాలన పేరు చెప్పి సంవత్సరం గడుస్తున్నా గానీ విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన విప్లమైందని పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని రాష్ట్రంలో విద్యా మంది విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గాడి తప్పిందని, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోచలిజం లక్షయాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ఇప్పటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అగ్రగామి సంఘంగా ఉందని అన్నారు.... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ వేముల నాగరాజు, కాసుల నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి గంగాదేవి సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యులు జగన్,శ్రీనివాస్, ఉదయ్ , పవన్, ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నరసింహ, కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు,జగన్ , లింగారెడ్డి,మాజీ జిల్లా నాయకులు మధు, శ్రీహరి, అనిల్ ,వికాస్, నందు,విక్రమ్,రాకేష్,సిద్దు పాల్గొన్నారు.

# భూధాన్‌పోచంపల్లికు రండి

**-ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి కోరిన వెదిరే అరవిద్‌రెడ్డి**

**-తప్పకుండా వచ్చి సందర్శిస్తానని ప్రధాని మోడీ హామీ**



**భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:**

భూదానోద్యమానికి నాంది పలికిన భూదాన్ పోచంపల్లికి త్వరలో తప్పకుండా వస్తానని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచారు. ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి మనవడు సర్వోదయ సమితి ఆల్ ఇండియా అధ్యక్షులు వెదిరే అరవింద్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి భూదాన్ పోచంపల్లి యొక్క గొప్పతనం భూదానోద్యమయం ప్రారంభమైన ప్రాంత విశిష్టతను నాడు వినోబాభావే భూస్వాముల నుండి భూమిని స్వీకరించి పేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే విధానంలో వెదిరే రామచంద్రారెడ్డి రెడ్డి యొక్క గొప్పతనాన్ని ప్రధాని మోడీకి వివరించారు. ఈ తరుణంలో భూధాన్‌పోచంపల్లికు రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీని కోరగా సానుకూలంగా స్పందించిన ప్రధాని త్వరలో తప్పకుండా భూదాన్ పోచంపల్లిలో పర్యటిస్తానని హామీ ఇచ్చినట్లుగా అరవింద్ రెడ్డి తెలియజేశారు.

## ఆశలు అడియాశలేనా ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 17 రెవెన్యూ గ్రామాలను పైలెట్ గ్రామాలుగా గుర్తించి వాటి పరిధిలో గల 17,644 మంది రైతులకు గాను 49,905 ఎకరాలకు రూ.26,95,17,733లను రైతు ఖాతాలో జమ చేశారు. ఇదిలా ఉండగా ... వాస్తవంగా 363 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని, అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఇందులో కేవలం 25.95 కోట్ల నిధులను మాత్రమే 17 గ్రామాల రైతులకు పంపిణీ చేసి కాలయాపన చేస్తుండడంతో రైతు భరోసాపై అన్నదాతలు పెట్టుకున్న ఆశలన్ని అడియాశలు గానే మిగిలాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన రైతు భరోసా నిధులు ఎప్పుడు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారో సంబంధిత అధికారులకే స్పష్టత లేకుండా పోయింది. 2023 -2024 వానాకాలంలో 2,45,601 మంది రైతులకు రూ.294.98కోట్లు, 2023 -2024 యాసంగి పంట కాలంలో 2,49,223 మంది రైతులకు గాను రూ.294.50 కోట్ల నిధులను రైతు బంధు పథకం కింద గతంలో రైతుల ఖాతాలో జమ అయ్యాయి. గత ఏడాది కాలంగా రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు ఎదురుచూపులే మిగిలాయి తప్ప నిధుల జమ మాత్రం అడ్రస్సు లేకుండా పోతుండడంతో స్థానిక వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. సేద్యానికి ముందే చేతికి అందాల్సిన పెట్టుబడి సహాయం పంట చేన్‌లు, చిరుపొట్ట దశకు చేరిన భరోసా నిధులు చేతికి అందకపోతుండడంతో వ్యవసాయ రైతాంగం పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది.

## ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

రద్దు చేయడంతో పాటు , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

## జిల్లాలో పనిచేస్తున్న 10 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఏ.యస్.ఐలుగా పదోన్నతి

**(మొదటి పేజీ తరువాయి..)**



బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయా లి జిల్లా ఎస్పీ సూచించారు ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు , ఏ.యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం సన్మానం

*నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త:*



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్ ను నడిగూడెం ఆర్యవైశ్య సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు మరింత సేవ చేసి గ్రామానికి మండలానికి నియోజక వర్గానికి మంచి పేరు పేరు తేవాలని అందరి సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు నూనె నాగన్న, బోనగిరి ఉపేందర్, భవిరి శెట్టి వెంకటరత్నం, రేపాల పురుషోత్తం, మోరిశెట్టి రమణ, వందనపు మోహన్ రావు, వందనపు సూర్య ప్రకాష్ రావు, వందనపు కృష్ణయ్యా, గజ్జి అప్పారావు, కొండా వెంకన్న, చెన్నూరు వెంకటేశ్వర్లు, వందనపు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనల పెంపుకు టాలెంట్ టెస్ట్

*మునగాల జనవరి 31 ప్రభాతవార్త*



విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనల పెంపుదలకు టాలెంట్ టెస్టులు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు అన్నారు.ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (నీశిళీగి)వారి నేతృత్వంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఆన్ లైన్ పరీక్ష పత్రాన్ని గూగుల్ ఫామ్ ద్వారా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, సి.వి. రామన్ వంటి శాస్త్రవేత్తల కృషి గురించి తెలుసుకొని విద్యార్థులు రేపటి భావి తరాలకు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మోడరన్ టెక్నాలజీ ద్వారా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులు తదుపరి జిల్లా స్థాయి పోటీల లోనే కాకుండా, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చూపి మునగాల మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింహులగూడెం విద్యార్థి పోకల సాయి మండల ప్రథమ బహుమతిని సాధించగా ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం విద్యార్థులు జి. నిఖిల్, షేక్ అన్వర్ పాషా నిలిచారు.మొదటి మూడు స్థానాలను సాధించిన విద్యార్థులకు ఫిబ్రవరి 4వ తేదీన సూర్యాపేట లో జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ఒరుగంటి రవి సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు యాకుబ్ అలీ, సుందరి శ్రీనివాసరావుల జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు భూలక్ష్మి, వెంకటరెడ్డి, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన

**మునగాల జనవరి 31 ప్రభాతవార్త**



మునగాల మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై సాయిబాబాకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో అయ్యప్ప దేవాలయం సాయిబాబా ను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు .పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తులతో ఆలయం ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఆలయ కమిటీ జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంకినేని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*పెద్దవూర, జనవరి 31ప్రభాతవార్త*



పెద్దవూర మండలం, బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోనె విష్ణువర్ధన్ రావు మా మసంకినేని రాఘవేంద్ర రావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. హైదరాబాదులో శివం రోడ్డు, డీడీ కాలనీ సురభి హోటల్ దశదిన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి సంకినేని రాఘవేంద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తో పాటువెల్మగూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ యాదవ్, బసిరెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ తుడుం అంజయ్యా, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం కొండమల్లేపల్లి మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏరుకొండ రాము లలిత దంపతుల కుమారుడు చరణ్ తేజ్ కుమార్తె గోపిక ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. వారి వెంట పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ మాడ్గుల యాదగిరి, పార్ బాయిల్డ్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, బొడ్డుపల్లి శంకర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం నూతన కార్యవర్గం ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 31:**



హాలియా మున్సిపాలిటీలోని ఎడమ కాలువ వెంట ఉన్న శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత జడలు రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం హాలియాలో నిర్వహించిన కార్య క్రమంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా ముజ్జ శ్రీహరి, కుకడపు రమేష్, మంద నర్సిరెడ్డి, పిల్లి తిరుపతయ్య ,అంకి శెట్టి రమేష్, ఆలయ అధ్యక్షులుగా చెరుపల్లి ముత్యాలు, గర్వ సలహాదారులుగా పిట్టల శంకర్, ఉపాధ్యక్షులుగా బందిలు సైదులు, బోల్లెపల్లి శేఖర్ రాజు, లంకెల నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వర్ర వెంకటరెడ్డి, కార్యదర్శులుగా జంపాల అనంతయ్య, పితా వెంకటేశ్వరరాజు, సహాయ కార్యదర్శిగా బైరు యాదగిరి గౌడ్, బండి రమేష్, కోశాధికారిగా సముద్రాల అరవింద్, న్యాయ సలహాదారులుగా కొమ్మనబోయిన శేఖర్, కార్యవర్గ సభ్యులుగా అత్తులూరి పాపారావు, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, నామని సుధాకర్, వడ్డే సతీష్ రెడ్డి, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాకునూరి చిన్న నారాయణ, మాధవరం నరేందర్, హనుమంతరావు, మల్లయ్య, పాండు నాయక్, సైదులు, నాగరాజు, నరసింహ,లక్ష్మణరావు, గోవింద్ యాదవ్, నరేష్ చారి, వెంకటయ్య, కొండల్ , వెంకటయ్య, రాములు, కోటేష్, మల్లికార్జున గౌడ్, రామలింగయ్య,దుర్గారావు,శ్రీనివాస్,పుల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నేరాలు-దారుణాలు

## యువకుని పై కత్తితో ప్రత్యర్థుల దాడి

### భూతగాదాల నేపథ్యంలో దాడి జరిగినట్లు గుర్తింపు

*మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త*



భూ వివాదాలతో చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో ఓ యువకుని పై ప్రత్యర్థులు కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడి సంఘటన శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలో చోటు చేసుకుంది. వన్ టౌన్ పోలీసులు, బాధితుల కథనం మేరకు నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన అల్లం మహేష్, మంద శేఖర్ కుటుంబాల మధ్య భూముల పంచాయతీలు నడుస్తున్నాయి. కాగా శుక్రవారం బాధితుడు అల్లం మహేష్, తన మేనమామలైన పాతనబోయిన నవీన్, మధులతో కలిసి మిర్యాలగూడ కోర్టు ఎదుట లాయర్ వద్ద నోటరీ చేయించుకునేందుకు వచ్చారు. వీరిని గుర్తించిన మంద శేఖర్, మంద మహేష్ లు వారి వద్దకు వెళ్లి మాట్లాడే పని ఉందని అల్లం మహేష్ ను పక్కకు తీసుకువెళ్లి దాడికి పాల్పడి మెడపై కత్తితో పొడిచారు. దీంతో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు బంధువులు అక్కడి చేరుకునేసరికి నిందితులు అక్కడినుండి జారుకున్నారు. వెంటనే చికిత్స నిమిత్తం మహేష్ ను పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధితుడి మేనమామ నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

## పీహెచ్ సిలో ప్రసవాలను మెరుగు పరచాలి: డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 31:*



హాలియా పి హెచ్ సి లో ప్రసావాలను మెరుగుపరచాలని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. శుక్రవారం హాలియా పీహెచ్సీలో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ సిబ్బంది పనితీరు, ప్రధాన కార్యాలయంలో అందించబడుతున్న సేవలను పరివేక్షించడంలో మెడికల్ ఆఫీసర్ మరింత అప్రమత్తంగా, బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా సిబ్బంది మొత్తం సమయపాలన పాటించాలని కోరారు. పిహెచ్సిలో అత్యవసర, జనరల్ మందులను ఉంచాలని ఫార్మసిస్టును ఆదేశించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ఓ తావు నాయక్, పీహెచ్ఎన్ పార్డు మేరీ, సూపర్వైజర్స్ వెంకటేశ్వర్లు, తబిత, ఫీల్డ్ సిబ్బంది సైదులు, దయాసాగర్, జావిద్, సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్, ఎంఎల్పీలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కురుమసంఘం ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్

*బచ్చన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త :*

యువజన కురుమసంఘం ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండలకేంద్రంలో శ్రీబీరప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల యువజన కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యువజన కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా బండారిఅశోక్ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్ కురుమ, రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి చౌదరిపల్లి రవి కుమార్ కురుమ, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు అలేటి రాజు కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ మల్లేశం కురుమ, రాష్ట్ర ఒగ్గు కళాకారులు రాగాల సారయ్య కురుమ,గుల్లని మధు కురుమ, మండల నాయకులు బేజాడి సిద్దులు,తుప్పతి చంద్రయ్య, జంగిటి సిద్దులు, ఎనుగుల కనకయ్య, ఎంటే శ్రీనివాస్, కరికే కరుణాకర్, పరిదే సత్తయ్య , మల్గ సిద్దులు, మంత్రి కరుణాకర్, గుత్తి సిద్దులు, కర్రేమల్లేశం, మల్గ అనిల్, గున్నాలసందీప్ తదితరులు పాల్గొన్నారు

## యల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలి

కోదాడ మున్సిపాల్టీ మాస్టర్ ప్లాన్ సర్వేని ప్రారంభించిన మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి.....



**కోదాడ, జనవరి 31, ప్రభాతవార్త:** కోదాడ మున్సిపాల్టీ లో నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలని అధికారులకి జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి పి రాంబాబు సూచించారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో యల్.ఆర్.యస్. స్కీమ్ క్రింద వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా, పట్టణములో పారిశుద్ధ్య కార్యక్రమములు రోజు వారీగా నిర్వహించవలసినదిగా ఆదేశించి నారు. తదుపరి కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డు ఖాళీ స్థలములో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ తయారిలో భాగంగా అన్ మ్యాన్ ఏరియల్ వెహికిల్ (యుఏవి/డ్రోన్) ద్వారా సర్వేను ప్రారంభించినారు. ఈ మాస్టర్ ప్లాన్ తయారిలో పాల్గొను సర్వే ఆఫ్ ఇండియా టీమ్ వారిని వివరములు అడిగి తెలుసు కున్నారు. త్వరగా సర్వే కార్యక్రమమును పూర్తి చేయవలని నదిగా ఆదే శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ.రమాదేవి, డిస్ట్రిక్ట్ టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి , టౌన్ ప్లానింగ్ అధికారి జి.రమేష్, మేనేజరు బి.సాయిలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యమ్. ప్రసాద్, అకౌంటెంట్షేక్ హమీద్ బాబా,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వరిపైర్లను పరిశీలించిన వ్యవసాయ అధికారులు , శాస్త్రవేత్తలు

*కోదాడ, జనవరి 31, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రెడ్లకుంట , కూచిపూడి గ్రామ పరిధిలో సాగు చేసిన వరి తక్కువ కాలంలోనే తల్లి కర్ర, పిల్ల కర్రలు ఈనే దశకు వచ్చాయని రైతులు తెలపడంతో శుక్రవారం కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తి. కిరణ్ వరిపైర్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా రైతు లను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ యాసంగి లో సన్నరకం వరి విత్తనాలు డిసెంబర్ 10వ తేదీ లోపు నాట్లు వేయడం, విత్తనాలు చల్లుకోవడం మూలంగానే తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనుతున్నాయని వివరిం చారు. వ్యవసాయ శాఖ యూనివర్సిటీ సిఫారసు మేరకు 3035 కెజీ ల యూరియా వేసి మరొక ఏడు నుండి పది రోజుల వ్యవధిలో మరొకసారి యూరియా వేసుక్నుట్లయితే నష్టాన్ని అధిగమించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా తల్లికర్ర ముందుగా ఈనడానికి గల కారణాలను, నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ, కూచిపూడి, రెడ్ల కుంట రెతులు మల్లెల నిరంజన్, సన్నిధానం శ్రీనివాసులు, మధు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**చిలుకూరు జనవరి 31 ప్రభాతవార్త** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశానుసారం మేరకు చిలుకూరు మండల ఎస్సై రాంబాబు కోదాడ సీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారంకేంద్రంలోని తెలంగాణ సాంఘిక బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సి టీంసు సైబర్ నేరాలపై గంజాయి మత్తుమందులపై పోలీసుల కళాబృందంతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఐపీఎస్ ఆధ్వర్యంలో నేరాలపై పటిష్టంగా పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ శ్రీకాంత్ జ్యోతి సాయి కళాబృందం తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన భోజనం అందించాలి

*నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త:*



విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి,డీఎఫ్ఓ సతీష్ కుమార్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని మంచి ఫలితాలను ప్రత్యేకత తరగతులు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యపై సిపిఎం వినతి పత్రం



**మునగల జనవరి 31 ప్రభాతవార్త** మండల పరిధిలోని రేపాల గ్రామంలో గత నాలుగు రోజులుగా ఏర్పడిన తాగునీటి సమస్యపై సిపిఎం ఆధ్వర్యంలో కార్యదర్శి బ్రహ్మ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. గత నాలుగు రోజులుగా ఎస్సీ కాలనీలో నీళ్లు లేక కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేసవి రాకముందే నీటి సమస్యలు ఇలా ఉంటే మరికొద్ది రోజుల్లో వేసవికాలం రాబోతుంది కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే అప్రమత్తతో నీటి సమస్య రాకుండా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంపంగు జానయ్య. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు , పొనుగోటి నాగరాజు. డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పొనుగోటి సాయి తదితరులు పాల్గొన్నారు

## రైతు వరి పంట పరిశీలించిన ఏవో బి రాజు



**మునగాల జనవరి 31 ప్రభాతవార్త** మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామంలో రైతు వరి పంట పొలాన్ని ఏఓ బి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రాంపురం గ్రామానికి చెందిన రేగంటి అరవింద్ గడ్డిపల్లిలోని వెంకట సాయి విత్తనాల కంపెనీ నుంచి ఏడు ఎకరాలకు సరిపోను విత్తనాలు తీసుకొచ్చి నాటిక తర్వాత 45 రోజులకే కంకులు వచ్చి తల్లి కర్రలు పిల్ల కర్రలు ఇని కంకులు వస్తున్నాయని సోషల్ మీడియా ద్వారా నిన్న వీడియో వైరల్ ఫిర్యాదు అందగా ఈరోజు పరిశీలించడం జరిగిందన్నారు. ఆ ఫిర్యాదులో వాస్తవం లేదని, పొలం బాగానే ఉన్నట్లు తెలిపారు. రైతును వివరణ కోరగా వారం రోజుల క్రితం పొలం అలా తక్కువ ఎత్తులో ఉండటం వలన కంపెనీ వారి దగ్గరికి వెళ్లి ఆ విషయం పైనే ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత వారం రోజుల నుంచి నత్రజని ఎరువులు వాడడంతో యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల ప్రస్తుతం వరి బాగుందని, ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని రైతు స్వయంగా వ్యవసాయ అధికారులకు తెలిపారు. రైతులు తప్పుడు పద్ధతిలో ఆరోపణలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రైతు అరవింద్, వెంకన్న పాల్గొన్నారు




## పే స్కేలు ఇవ్వాలి

*నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త:*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని సర్వీసు క్రమబద్ధీకరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. 2005 నుండి ఉద్యోగులు పని చేస్తున్నందున వేతనాలను పెంచి స్పేస్కేల్ ఇవ్వడంతో పాటు సర్వీసు క్రమబద్ధీ కరించి ఇబ్బందులు తీర్చాలని కోరారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది చేస్తున్న సేవలు ఎనలేనిది అన్నారు. బకాయి పడ్డ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో ఎన్నో పనులు చేపడుతూ ప్రజల ఇబ్బందులను తీరుస్తున్నారన్నారు. ఉద్యోగాలు నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్నందున ఇబ్బందులను గుర్తించి సర్వీస్ క్రమబద్ధీకరించాలన్నారు.

## 96 విద్యార్థులు హాజరు

*నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త:*

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. 8112 మంది విద్యార్థులకు గాను 7819 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 293 మంది విద్యార్థులు హాజరు కాలేదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ తెలిపారు. 96.3 విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామన్నారు. ఫిబ్రవరి 3 నుండి సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు.

## ఉపాధి కూలీని పెంచాలి

**నడిగూడెం, జనవరి 31, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీల కూలీని పెంచాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. రోజు కూలి 600 రూపాయలకు పెంచాలని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలిని పెంచాలని పని దినాలు కూడా 100 నుంచి 200కు పెంచాలన్నారు. బడ్జెట్ కూడా పెంచాలన్నారు. పనుల వద్ద సౌకర్యాలను కల్పించాలన్నారు. ఉపాధి హామీని హక్కుగా అమలు చేయాలన్నారు. ఉపాధి జాబ్ కార్డులను తొలగించవద్దని ప్రతి కూలీ కుటుంబానికి పని కల్పించి నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వము బడ్జెట్ను పెంచి రాష్ట్రానికి సరిపడా నిధులు కేటాయించాలన్నారు. పని దినాలు, కూలి పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వము ఆలోచన చేయాలన్నారు.

## నేడు మిడ్స్ లో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్

**చిలుకూరు ప్రభాతవార్త: జనవరి 31** మండల పరిధిలోని స్థానిక మిడ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో నేడు మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ను సినరం కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 మెన్సీ మల్టీ నేషనల్ సింజం కంపెనీ లలో 465 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఈ అవకాశాలను అన్ని ఇంజనీరింగ్ కాలేజీలు మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బిట్స్ కళాశాలల సెక్రటరీ కరస్పాండెంట్ మధిర ప్రతిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ కౌశిక్ రెడ్డి. నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

## రైతు రుణమాఫీ, బోనస్ డబ్బులను వెంటనే జమ చేయాలి

**కోదాడ ,జనవరి 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ తక్షణమే అమలు చేయాలని సిపిఐ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా మండలంలో ఒకే గ్రామానికి అమలు చేయడం సరి కాదన్నారు. అదేవిధంగా వానాకాలంలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటికి కూడా కొంతమంది బోనస్ రాని రైతులు ఉన్నారని ,రెండు లక్షల దాటిన వారికి రుణమాఫీ వర్తింపజేసి తక్షణమే ప్రభుత్వం వారి ఖాతాలో నిధులను జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, బత్తినేని హనుమంతరావు, శ్రీనివాసరావు, ఏలూరి నాగయ్య, సామినేని సుబ్బారావు, కనగాల కొండయ్య, అలవాల గురవయ్య, తూమాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

*మోత్కూర్ జనవరి 31 ప్రభాతవార్త*

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మోత్కూర్ మండల నాయకులు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న కాంగ్రెస్ పరిణామాలపై చర్చించారు మరియు మోత్కూర్ మున్సిపాలిటీ మండల పరిధిలోని జరగాల్సిన అభివృద్ధి పరులపై చర్చించి నిధులు కేటాయించవలసిందిగా వారు కోరినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూర్ణచందర్రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూనె ముంతల వెంకటేశ్వర్ల



గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్ కాంగ్రెస్ నాయకులు జినకల కనకయ్య మెంటల్ సురేష్ తెలిపారు మునుగోడు శాస్త్ర సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కృషి చేయాల్సిందిగా ఆయన సూచించినట్టు తెలిపారు నూతన రాజకీయ పరిస్థితులపై నాయకుల చర్చించి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా ఆయన కోరినట్లు తెలిపారు

## ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలి

*భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, రోజుకో గ్యారెంటీ చొప్పున 420 పైగా గ్యారంటీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బిజెపి మండల అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని భువనగిరి తహసిల్దార్ కి మెమోరాండం ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మాటూరి అనిల్ గౌడ్, నాగు వినోద్ కుమార్, నాయకులు



క్యసాని శ్రీనివాస్ యాదవ్ మట్ట ఆంజనేయులు ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్, వెంకటేష్ నాయక్, వల్లపు సతీష్, ఒరుగంటి గణేష్, భువనగిరి సిద్దు, ఇస్మాయిల్ నాయక్, కర్ణాకర్,భరత్ తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వినతి

*భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో శుక్రవారం మునిసిపల్ హరిపాలనా అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ రైతుబంధు అర్ధరాత్రి దాటగానే మీ అకౌంట్లో పడిపోతాయని, ఒకసారి, మండలానికి ఒక గ్రామంలో పథకం అమలు ఉంటుందని ఇలా అబద్ధపు మాటలు,అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెరిచి కాంగ్రెస్



ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా కార్యదర్శి వైజయంతి, ఓబిసిమోర్చ జిల్లా అధ్యక్షులు డి ఎల్ ఎన్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్, మాజీ కౌన్సిలర్లు నల్లమాస సుమ వెంకటేశ్వర్లు, జనగాం కవిత నరసింహచారి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఎదగాని సంతోష్ తదితరులు పాల్గొనడం.

## పోషక ఆహార లోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లి దండ్రులదే

*దేగుండాల, జనవరి 31 ప్రభాతవార్త :*

పుట్టిన బిడ్డకు పౌష్టిక ఆహారం లోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శమీబి అన్నారు. మండలం అనంతారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషకాహార లోపం లేకుండా తల్లులు తగు జాగ్రత్తలు పాటించి పాలు,పండ్లు,ఆకు కూరలు, పప్పుదినుసులు అదికంగా తీసుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పిల్లల తల్లుల ఆరోగ్యం బాగుంటుందని, తాజ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు, అంగన్ వాడీ కేంద్రంలో అందించే బాలామృతం ,పాలు,గుడ్లు బాలింతలు,గర్భిణీ స్త్రీలు,పిల్లలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని తెలిపారు. అంగన్ వాడి టీచర్లు తయారు చేసిన పిండి వంటల ప్రదర్శనను గర్భిణి స్త్రీలకు,బాలింతలకు చూపిస్తూ అవగాహన కల్పించారు. అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీస్త్రీలకు శ్రీమంతం చేసి,ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న




ప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రేణుక,స్వప్న, సావిత్రి,వీరలక్ష్మీ,వాణి,సువర్ణ,బాగ్య,మహేశ్వరీ,మోనిక లు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పందుల స్వైర విహారం

*ఆత్మకూరు(ఎం) జనవరి 31 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో పగలు రాత్రి తేడా లేకుండా పందుల స్వైర విహారం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని ఇంద్రానగర్ కాలనీకి ఆనుకొని ఉన్న బి జె వెంచర్ లోని రోడ్లు,వీధుల్లో గుంపులు గుంపులుగా పందులు తిరగడంతో పాటు ఇంటి ముందర ఉన్న సామాగ్రిని చిందర వందర చేస్తున్నాయని ఇందిరానగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పందుల యజమానులు చికెన్ షాపులలో దొరికే వ్యర్థ పదార్థాలను పందులకు ఆహారంగా వెంచర్లో వేయడంతో భరించలేనంత దుర్వాసన ప్రబలుతుందని అన్నారు. పందుల కారణంగా అపరిశుభ్రత పెరిగి పోయిందన్ని,గతంలో పందుల పెంపకం యజమానులకు ఎన్నిసార్లు మందలించి చెప్పిన పందుల పెంపకందారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకుని పెంపకం దారులతో మాట్లాడి పందులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.






## రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

*భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త :*

మానవ జీవితంలో అతి ముఖ్యమైనది ప్రాణం అది ఒక్కటి ఉంటే ఏదో ఒక రకంగా బ్రతికేయవచ్చని, ప్రాణం నిలవాలంటే క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ అవసరమని ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో శుక్రవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సమావేశంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లకు,విద్యార్థులకు, అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా విద్యార్థి దశ నుండే అవగాహన ఏర్పరచుకొని, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, బస్సు డ్రైవర్లు సమయపాలన పాటించి రూల్స్ లో పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రతా మనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో డిటిఓ సాయికుమార్, డీఈవో సత్యనారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, సీఐ మధుసూదన్, జడ్పీ సీఈవో శోభారాణి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఇమ్రాన్, ఆనంద్ శ్యాం ప్రసాద్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, టోల్గేట్ మేనేజర్ తేజోనిది, ఏఎంవిఐలు,కార్యాలయ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామనా గంగమ్మ తల్లి పరవళ్ళు ఘనత కాంగ్రెస్ దే

*గుండాల జనవరి 31 ప్రభాతవార్త*

:గందమల్ల చెరువుని నుంచి ఆలేరు వాగు ద్వారా సుద్దాల వాగుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సాగునీటి గందమల్ల గేట్లు ఎత్తివేత గుండాల మండల సుద్దాల వాగుకు ప్రవహిస్తుండడంతో గుండాల మండలం సుద్దాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. గుండాల మండల సాగునీటి కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో గందమల్ల రిజర్వాయర్ గేట్లు ఎత్తివేతతో గందమల్ల రిజర్వాయర్ గేట్లు ఎత్తే సమయంలో రైతులు ఆనంద వ్యక్తంచేశారు. అధికారులు రిజర్వాయర్ దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే విధంగా సైరన్ మోగించారు. గుండాల మండల సుద్దాల గ్రామ వాగులోకి సాగునీరు అందించే గందమల్ల రిజర్వాయర్ ఆ ప్రాంత వాసులు సంతోసవ్యక్తం తెలిపారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి ఈ మండలానికి వచ్చే కాల్వను అక్కడక్కడ రిపేర్లను సరిచేసి వెంటనే కుంటలు, వాగులు, చెరువులునింపి గుండాల మండల రైతులను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరాగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయం, చేసే రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ అని,రైతుల కళ్ళల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తమవుతోంది .రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు కోమల్ల పల్లి మధు,సుద్దాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బడక వెంకన్న,ఉపాధ్యక్షుడు నాయిని కృష్ణారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్ ,మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్,గూడ రవి గౌడ్,తనేశ్ గౌడ్,నర్సింహ చారి,లక్ష్మయ్య,రాజు,రాములు గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ జయంతి వేడుకలు

...ఐదారి చైర్మన్ నాగిళ్ల శంకర్



చండూరు,31జనవరి,(ప్రభాతవార్త):

ప్రజా యుద్ధనౌక పాటల పెద్దన్న గద్దర్ జయంతి సందర్భంగా శుక్రవారం చండూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ సంఘం చైర్మన్ నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఎండివోకు వినతి

చండూరు/గట్టుప్పల,31జనవరి,(ప్రభాతవార్త):



గట్టుప్పల మండలంలో 5 స్థానాలకు గాను గెజిటెడ్ విడుదల చేస్తూ నోటీస్ బోర్డు పెట్టడం జరిగింది.కాగా ఈ నోటీస్ బోర్డులో అభ్యంతరాలు గాని,చివరి తేదీగానీ లేదని సిపిఎం పార్టీ ఎంపీటిసి స్థానాలపై మండల కమిటీ అభ్యంతరాలను వ్యక్తం చేసింది.నాంపురం,అంతంపేట కలిపి ఒక ఎంపిటిసి స్థానంగా,గట్టుప్పల్ రెండు ఎంపిటిసి స్థానాలుగా వెల్మకన్నె ఒక స్థానంగా,తెరట్‌పల్లి,కమ్మగూడెం శేరిగూడెం ఒక స్థానంగా నోటిఫికేషన్ ఇవ్వడంతో దీనిపై సిపిఎం పార్టీ అభ్యంతరం తెలియజేస్తూ ఎకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకించింది.వెల్మకన్నె ఒక స్థానం,గట్టుప్పల్‌లో 3ఎంపిటిసి స్థానాలు కావాలని, తెరటుపల్లి 1స్థానం,కమ్మగూడెం ,శేరిగూడెం కలిపి 1 స్థానంగా మొత్తం మండలంలో 8 ఎంపిటిసి స్థానాలు ఉండాలని కోరుతూ ,తమ అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఎండివో మాధవరెడ్డికి సిపిఎం పార్టీ మండల కమిటి మెమొరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,వల్లూరి శ్రీశైలం,ఖమ్మం రాములు,కర్నాటి వెంకటేశం,పెదగాని నరసింహ,నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్ ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త ):



రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో 2025-26 సంవత్సరానికి ఆరవ తరగతిలో ఖాళీగా ఉన్న వందసీట్ల భర్తీ కొరకై ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ తెలియజేశారు. అదేవిధంగా ఏడవ తరగతి నుండి పదవ తరగతిలో ఖాళీగాఉన్న సీట్ల భర్తీ కొరకు ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు ఫీజు ఎస్సీ,ఎస్టీ, బీసీ, పీహెచ్సీ,ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125రూపాయలు, ఓసి విద్యార్థులకు 200రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 28తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ 13వ తేదీన విద్యార్థులకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. ఇతర వివరాల కొరకు 9000283113 సెల్‌నెంబరుకు ఫోన్‌చేసి సంప్రదించాలని ఆయన తెలిపారు.

## బీసీయుద్ధ పోస్టర్ ఆవిష్కరణ

చిల్వూర్, జనవరి 31 (ప్రభాతవార్త ):



బీసీ మహాసభ 2న జరిగే వరంగల్‌లో బీసీల యుద్ధభేరీకోసం తెలంగాణా ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. చిల్వూర్ మండలకేంద్రంలో ముదిరాజ్ మహాసభ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో చిల్వూర్ ముదిరాజ్ మండలఅధ్యక్షుడు కండ్లకోలు శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి అలుగు అశోక్, మాజీ మండల అధ్యక్షుడు జంగిటి కుమార్, కొత్తపల్లి యాకరాజు చిల్వూర్ మండల ముదిరాజ్ ప్రచారకార్యదర్శి కొత్తపల్లి యాకరాజు, సొప్పరిరాజు, కండ్లకోలు బాలరాజు, అలుగు నాగరాజు, పిట్టల రవి, నరబోయిన కనకరాజు, అలుగు నాగరాజు ముదిరాజ్ కులసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

చింతపల్లి,31జనవరి,(ప్రభాతవార్త):




చింతపల్లి మండల పరిధిలోని మాల్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ వస్కుల కృష్ణయ్య ఆదేశాలమేరకు చింతపల్లి మండల సీనియర్ నాయకులు డాక్టర్ విజయ్‌కుమార్,దోటి సంతోష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.100తో సభ్యత్వం పొందితే రెండేళ్లపాటు 5లక్షల ప్రమాదబీమా పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేత దిశగా పయనిస్తుందని ,త్వరలో తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు.సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలని అన్నారు.సభ్యత్వ నమోదుకు ప్రజలనుండి విశిష్ట స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్,ఎదుల సాలయ్య,రెడ్డగోని పెద్దయ, పోకల యాదమ్మ,ఈదుల జంగయ్య,జయమ్మ,సూరు జంగిర్, పార్వతమ్మ, విజయ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నకిరేకల్ సివిల్ జడ్జి మంజుల




**కట్టంగూర్, జనవరి 31, ప్రభాతవార్త** బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ సివిల్ జడ్జి మంజుల పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో బాలికల దినోత్సవం సందర్భంగా నకిరేకల్ మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో బాలికలకు లీగల్ అవేర్నెస్ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మంజుల గారు మాట్లాడుతూ బాలికలకు చట్టాలపై, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, దానితోనే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, పంచాయతీ కార్యదర్శి వడ్డకొండ అశోక్ గౌడ్, సీనియర్ న్యాయవాది ప్రకాష్ రావు, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతి, కట్టంగూర్ మాజీ సర్పంచ్, న్యాయవాది చనగోని సతీష్ గౌడ్, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

తరిగొప్పుల, జనవరి 31 (ప్రభాతవార్త ):

ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవం, కులదేవత అయినటువంటి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని స్థానిక శివాలయం వద్ద శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు చెప్యాల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిడిగం భిక్షపతి, తరిగొప్పుల గ్రామఅధ్యక్షులు బెజుగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మాశెట్టి వేణుగోపాల్, జిడిగం కృష్ణమూర్తి, జిడిగం రవితేజ, జిడిగం శ్రీనివాస్, నాగ్నబిడి శివశంకర్, డిడిగం కనకయ్య, డిడిగం మహేష్, నాగబండి రామరాజేశం, బెజగం రాజు, శేఖర్, రాజు, చంద్రశేఖర్, ఉడుత వేణు గోపాల్, బబ్బుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

చండూరు,31జనవరి,(ప్రభాతవార్త):



చండూరు మండలంలోని పుల్లెంల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మురళి మనోహర్‌రెడ్డి కుమారుడు బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు శుక్రవారం దర్వేశిపురంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు.అనంతరం చండూరు మండల కేంద్రంలో టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని భారీ కేక్ కట్ చేశారు.ఫౌండేషన్ సహకారంతో అందించిన 2 పాటలను వారి చేతులమీదుగా విడుదల చేశారు.అనంతరం పుట్టినరోజును పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని అతని స్నేహితుల సహకారంతో అమ్మ నాన్న అనాథ ఆశ్రమంలో సుమారు 600మంది అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానంతో ఇంత ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నన్ను కన్న ఈ నేలకు రుణపడి ఉన్నానని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి చేయాలని,ఎల్లలు దాటి సేవ చేయాలనే కాంక్షతో వచ్చానని, రాజకీయాలు,పదవులతో సంబంధం లేకుండా పుట్టిన నేలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వరకాంతరెడ్డి, రాజేష్‌రెడ్డి, గోపిడి నర్సిరెడ్డి ,బొడ్డు సతీష్,నకిరేకంటిలింగస్వామి,పిన్నింటి వెంకట్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఇరిగి రామకృష్ణ,పెసర్ల హరీష్, ఉయ్యాల సత్యనారాయణ,ముక్కముల రాజు,గుండెబోయిన దిలీప్, ముక్కముల సైదులు,ఇరిగి శివ,పోలె సురేష్,పాలకూరి దశరథ,తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధీకరణ యంత్రం బహూకరణ

బచ్చన్నపేట, జనవరి 31 (ప్రభాతవార్త ):

జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బచ్చన్నపేటలో వైటెక్ సొల్యూషన్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధీకరణ యంత్రాన్ని సంస్థ సభ్యులు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటొరెడ్డి మాట్లాడుతూ పేదవిద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించినందుకు యంత్రాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీనివాస్ జొన్నల అనూష, శ్రావ్యరోహిత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

రఘునాథపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త ):

మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో వైద్య సిబ్బందితో కలిసి జాతీయ కుష్టి వ్యాధి నిర్మలన పై శుక్రవారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టి వ్యాధిని నిర్మిద్దాం, వ్యాధిగ్రస్తులను అక్కున చేసుకుందామంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులు ఇంజమామ్ అలీ, పావన మాట్లాడుతూ కుష్టువ్యాధి అంటు వ్యాధికాదని, వారిని తాకిన ముట్టుకున్న ఇతరులకు ఆ వ్యాధి సోకదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎర్రని రాగి రంగు, గోధుమ రంగు లాంటి మొద్దు బారిన మచ్చలుఉంటే వ్యాధి సోకేఅవకాశం ఉంటుందని వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు సూచించారు. ప్రభుత్వము కుష్టువ్యాధి నిర్మల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులను అందుబాటులో ఉంచారని దీనిపై ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్ రావు, వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మీ, రజిత, ఆశావర్కర్లు భాగ్యలక్ష్మీ, హేమలత సంపూర్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

చిట్యాల, జనవరి 31, ప్రభాతవార్త



ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవన్ని చిట్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు బెలిదే నర్మద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పూజా కార్యక్రమాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తాజా మాజీ జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత, జిల్లా కోశాధికారి వనమా అరుంధతి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఇమ్మడి చంద్రకళ, బుద్ధ విమల, పోలా దనమ్మ, పందిరి అరుణ , బోనాల పద్మ, వేలుపల్లి నాగమ్మ , పందిరి పుష్ప, శివకోటి లలిత, వెలుపల్లి సంధ్య, పోల సరిత, జగినివరలక్ష్మి, పందిరి అర్చన, పొద్దటూరి కరుణ, పొద్దటూరి ఉమ, నీల పద్మ, జయశ్రీ, పందిరి అనురాధ, ఇమ్మడి విజయమ్మ, చందా నాగలక్ష్మి బూర్గు ఉశ, కొత్తూరు మంజుల తదితరులు ఉన్నారు.

## సృజనాత్మక ను వెలికితీయడానికే ప్రతిభ పరీక్షలు

చిట్యాల, జనవరి 31, ప్రభాతవార్త



ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ పద్మజ మాట్లాడుతూ విద్యార్థులలో అంత ర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ ప్రతిభా పరీక్షలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. తొలిసారిగా మండల స్థాయిలో స్థాయిలో ఆన్లైన్ విధానంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరీక్ష నిర్వహించటం అభినందనీయమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలచిన కె శృతి , వడ్డేపల్లి మహాలక్ష్మి, పాలకూర అభినయశ్రీ లకు మెమోంటోలనుబహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కో ఆర్డినేటర్ జాలకంటి భిక్షంరెడ్డి, ఫోరం బాధ్యులు ఏషమల్ల నాగయ్య, కోణం శ్రీనివాస్, సిహెచ్ ప్రసన్న, వెంకటరమణ, రేణుక పాల్గొన్నారు .

## హుండీ ఆదాయం 30 లక్షలు

నార్కట్పల్లి, జనవరి 31 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీ లను శుక్రవారం స్వామి వారి మహామండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ,ఆలయ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.గత 48 రోజులలో స్వామి అమ్మవార్ల ఆలయాల్లో భక్తులు సమర్పించిన కానుకలలో గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో ఆదాయం రూ.3,73,000/- , గట్టుపైన స్వామి వారి ఆలయంలో రూ.26,53,960/- మొత్తం రూ.30,26,960/- వచ్చి నట్లు ఆయన తెలిపారు. అన్నదానముల ఆదాయం రూ.29,740/- వచ్చినవని తెలిపారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలకురాలు బి.సుమతి,నందిగామ, శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్డిఎఫ్సి నల్లగొండ బ్రాంచి సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యుల కులదైవం వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సం

నార్కట్పల్లి, జనవరి 31 ప్రభాతవార్త

స్త్రీల ఆత్మగౌరవాన్ని నిలపడంతో పాటు అహింస, సేవా గుణాలను బోధించి ఆర్యవైశ్యుల కుల దైవంగా నిత్య పూజలందుకుంటున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి హింసకు తావివ్వకుండా వచ్చిన సమ్యను పరిష్కరించడానికి తన కుల గోత్రీకులతో పాటు అగ్నిగుండాలలో దూకి ఆత్మార్పణ చేసుకుని మహారక్తపాతం జరకుండా అందరినీ రక్షించి అహింసా సిద్ధాంతాన్ని బోధించి శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయింది.వైశ్యుల కీర్తిని



విశ్వవ్యాప్తంగా వ్యాపించినందుకు అజరామరం అయ్యింది.ప్రాపంచిక సుఖాలను విస్మరించి వాసవీ మాత వైశ్యుల మనసులలో ఒక విజేతగా, శాంతికి చిహ్నంగా ఎప్పటికీ నిలిచిపోయిన వాసవీ మాత అడుగుజాడల్లో ఆర్యవైశ్యులు ఎల్లవేళలా నడుస్తూ శాంతి, ప్రేమ , అహింస, సేవ వంటి గుణాలతో సమాజంలో అందరి మన్ననలను పొందుతున్నారు.అంతటి ఘన కీర్తి కలిగిన వాసవీ మాత అమ్మవారి ఆత్మార్పణ పూజలను స్థానిక వాసవి భవన్లో వేద పండితుల ఆధ్వర్యంలో నార్కట్పల్లి మండల పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. పంచామృతాభిషేకం, గణపతి పూజ,కన్యక పూజ , కుంకుమార్చన చేశారు. అనంతరం అమ్మవారి చరిత్ర పారాయణం, భక్తి గీతాలు, సహస్రనామాలను సామూహికంగా పఠించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారిని కొలుచుకున్నారు.అనంతరం దాతల సహకారంతో ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు.కార్యక్రమాలలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్రావు,పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య,ఆర్యవైశ్య నాయకులు, పట్టణ ఆర్యవైశ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఇంజనీరింగ్ లో ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన

నార్కట్పల్లి, జనవరి 31 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ లో ఉపాధి అవకాశాలపై ఐఐఎస్సి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు అధ్యాపకులు డా గోపాల్ హెగ్డే ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్టికల్ ఫైబర్ సెన్సార్, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్స్ సోలార్ సేల్స్, లైడార్, వంటి అధునాతన వినియోగంపై ఉత్పత్తులపై అవగాహన ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలను విద్యార్థు లకు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా భారత ఇంజనీరింగ్ నైపుణ్యాలు ఎన్నో ఉత్తమ నిలబెట్టిన విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ సిహెచ్ సుధారాణి, డా హరీష్ కుమార్, డా ఎం జయంతి,కె మోనిక, వై నాగరాజు, అవినాష్ బాబు, కె మోనిక, హుమా అఫ్రిన్, రాజేశ్వరి, స్వర్ణలత, లావణ్య రంగారెడ్డి రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డప్పులను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

నార్కట్పల్లి, జనవరి 31 ప్రభాతవార్త



మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి తన వంతు సాయంగా 30 డప్పులు ఏర్పాటు చేసినందుకు గాను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్కు కృతజ్ఞతలు తెలిపారు నార్కట్ పల్లి మండల ఎంఆర్పిఎస్ నాయకులు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.




## వేల గొంతులు లక్షడప్పులు కార్యక్రమానికి సహాయంగా...

నార్కట్పల్లి, జనవరి 31 ప్రభాతవార్త



మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి తన వంతు సాయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా ఒక బస్సును ఏర్పాటు చేయడానికి సహకరించినందుకు గాను మండల ఎంఆర్పిఎస్ నాయకులు శుక్రవారం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండియా అబ్బాయి.. ఇండోనేషియా అమ్మాయి

చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త :



ప్రేమకు ఎల్లలు లేవని ఈజంట నిరూ పించింది. సాఫ్ట్వేర్ ఉద్యోగంలో భాగంగా ఇండో నేషియా అమ్మాయితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి పెళ్ళిదాకా వెళ్ళి ఇరుకుటుంబాలను ఒప్పించి పెళ్ళిచేసుకున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన యువకుడు సీమ నాగరాజు ఇండోనేషియా దేశానికి చెందిన రిజ్కి నన్ డా సఫిట్రీ అనే అమ్మాయిని శుక్రవారం పెద్దల సమక్షంలో గుండ్రాంపల్లిలో వివాహం చేసుకున్నాడు. గ్రామానికి చెందిన సీమ సాలయ్య యాదమ్మ దంపతుల ప్రథమ కుమారుడు నాగరాజు కొన్నేళ్ళుగా హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగంలో ఇండోనేషియా దేశానికి చెందిన రిజ్కి నన్ గా సఫిట్రీతో చరవాణిలో పరిచయమైనది. నిత్యం చరవాణిలో మాట్లాడుతుండగా వారి పరిచయం రానురాను ప్రేమగా మారి ఇరువురు ప్రేమించుకున్నారు. తన ప్రియురాలికి ఇక్కడ ఉద్యోగం కల్పించినట్లయితే ఇక్కడే ఉంటూ ఉద్యోగం చేసుకుంటుందని భావించాడు. ఇండోనేషియా దేశ కరెన్సీ తక్కువగా ఉండటం అక్కడి వేతనం కూడా తక్కువగా ఉండటంతో తనకు అక్కడి కంటే ఎక్కువగా వేతనం వచ్చేలా హైదరాబాద్ లో ఉద్యోగాన్ని నాగరాజు ఏర్పాటు చేశాడు. దీంతో ఇరువురు ఇక్కడే ఉద్యోగం చేస్తూ దగ్గరగా ఉండటంతో వారి ప్రేమ మరింత మారి ఇద్దరు పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొని కుటుంబ సభ్యులకు తెలిపారు. మొదట సందేహించిన పెద్దలు కుమారుడి ఇష్టాన్ని కాదనలేక వారి వివాహానికి సరేనని ఒప్పుకున్నారు. ఇండోనేషియా దేశానికి చెందిన స్లామెట్ హర్యాంటో, కోమి సియాటూన్ ఏకైక కుమార్తె రిజ్కి నన్ డా సఫిట్రీని హిందూ సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాల సాక్షిగా ఇరుకుటుంబాలు బంధుమిత్రుల నడుమ గుండ్రాంపల్లిలోని ఫంక్షన్ హాలులో బంధువులు సమక్షంలో వివాహం చేసుకున్నారు. గ్రామస్తులు బంధుమిత్రులు నాగరాజు రిజ్కి నన్ గా సఫిట్రీలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*కేతేపల్లి( నల్గొండ) ప్రభాతవార్త జనవరి 31*

శుక్రవారం నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్లు, వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.సిబ్బంది అందరూ సకాలంలో ఆసుపత్రికి రావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలతో పాటు, సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ బాగా పనిచేస్తుండటం పట్ల ఆసుపత్రి వైద్యులు ,సిబ్బందిని అభినందించారు. కేతపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అవసరమైన లేబర్ రూమ్ ను మరింత పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రసవాలకు సంబంధించి ఈ డి డి రిజిస్టర్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. హై రిస్క్ కేసులు, కవలలు ,ఇతర రిస్క్ ఎక్కువగా ఉన్న కేసులను మాత్రమే ఏరియా ఆసుపత్రులు, నల్గొండ జిల్లా ఆస్పత్రికి పంపించాలని, తక్కిన వాటికి ఇక్కడే వైద్యం చేసే విధంగా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండేలా అలాగే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా పుట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, వారు ఆకుకూరలు, బెల్లం తదితరాలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె డాక్టర్లకు సలహా ఇచ్చారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, ఇతర వైద్య



పరికరాలు తదితర అంశాలన్నింటిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడే విద్యార్థు లతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసు కున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన, డాక్టర్ దివ్య, తహసిల్దార్ మధుసూదన్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం

రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 31** శుక్రవారం స్థానిక టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా ఫోటోలు క్రీడా పోటీల్లో గెలుపొందిన జర్నలిస్టులకు బహుమతు ప్రధానం చేయడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 రాయితో కూడిన ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయం అన్నారు. నల్లగొండ పట్టణంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు గతంలో దివంగము దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాని సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు పట్టాల పంపిణీ ఆలస్యం జరుగుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో పేదలందరికీ ఇండ్లను ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని పేద విలేకరులందరికి కూడా అందులో అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరుగుతుంది అన్నారు. ఐఐటి, ఎంబిబిఎస్ వంటి వాటిల్లో ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడైనా ప్రతిభ కనబర్చిన వారికి ప్రతి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నల్లగొండ పట్టణాభివృద్ధికి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఘాట్ రోడ్ నిర్మాణంతోపాటు కోట్ల రూపాయల వ్యయంతో అనేక కార్యక్రమాలు చేపడం జరిగింది అన్నారు. జర్నలిస్ట్ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుంది అన్నారు

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**చింతపల్లి,31జనవరి,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 100సీట్లు,7,8,9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఆమ్తుల్ జమాల్ అస్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ జనవరి 6వ తేదీనుండి ఫిబ్రవరి 28వ తేదీవరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ధరఖాస్తు చేసుకున్నవారికి ఎప్రిల్ 13న పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ధరఖాస్తు రుసుము ఎస్సీ,బిసి,ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125,ఇతర విద్యార్థులు రూ.200 చెల్లించాలని అన్నారు.పరీక్ష హాల్‌టికెట్‌లను ఆన్‌లైన్‌లో ఎప్రిల్ 3 నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.విద్యార్థులకు ఎప్రిల్ 13న ఉదయం 10గంటలనుండి 12 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## పందెనపల్లిలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

*కట్టంగూర్, జనవరి 31, ప్రభాతవార్త*

క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పందెనపల్లిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజు సహకారంతో ఫ్లయింగ్ ఈగల్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, మేకల రమేష్, రేఖల రాజు, గద్దపాటి నర్సింహా, యాదగిరి, నిమ్మంగోటి శివ పాల్గొన్నారు.






## పదవీవిరమణ పొందిన యస్.ఐ ని సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

*నల్గొండ.ప్రభాతవార్త. జనవరి 31*



జిల్లా పోలీస్ శాఖలో యస్.ఐగా పనిచేస్తున్న సి.హెచ్ వెంకటయ్య ని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి గారు ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో 41 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు.మీ యొక్క సేవలు అను భవాలు పోలీస్ శాఖ కు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు.అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులసంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో పనిచేస్తున్న 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఏ.యస్.ఐ లుగా పదోన్నతి

పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ప వార్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 31** పదోన్నతి పొందిన యస్.ఐ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయా లి జిల్లా ఎస్పీ సూచించారు ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ,ఏ.యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్బంగా జిల్లా ఎస్పీ స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా యస్.పి మాట్లా డుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పని చేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుక రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్గీకరణ పూర్తి చేసి ఎన్నికల నిర్వహించాలి మంద కృష్ణ

*భువనగిరి రూరల్ జనవరి 31 ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి హోదాలో వర్గీకరణ పూర్తి చేస్తామని ఇచ్చిన మాట నిలుపుకొని ఎన్నికలు నిర్వహించాలని మందకృష్ణ మాదిగ అన్నారు. యదాద్రి భువనగిరి జిల్లా సన్నాహక డప్పుల ప్రదర్శన సభ కు ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన జిల్లా సన్నాహక డప్పుల ప్రదర్శన సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ జరగాని విధంగా ఫిబ్రవరి 7 హైదరాబాదులో నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి ఒక్కరూ మన ఆవేదన, మన గోడు ప్రభుత్వానికి వినిపించేలా లక్షల డప్పులతో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.లక్షల డప్పుల గుండె చప్పుడు ప్రభుత్వం వింటే మంచిది లేకుంటే డప్పు విలువ ఏంటో తెలియజేయాలని,వర్గీకరణ ముందుగా అమలు చేస్తా అన్న ముఖ్యమంత్రి రేవంత్ ఎవరి మాటలకు తలవొగ్గి వర్గీకరణ అమలు చేయడం లేదు చెప్పాలని వర్గీకరణ అమలు చేయకుండా , ఉద్యోగులు భర్తీ చేయడం ఏంటని, ఎస్.సి వర్గీకరణ అడ్డుకుంటుంది మాలలలోని కొంతమంది స్వార్థపారులని, వర్గీకరణకు అనుకూలంగా మూడు కమీషన్ల తీర్పు వచ్చిందని, మూడు సార్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు నాయకత్వం వహించిన ఆర్ కృష్ణయ్య పది ఏండ్ల లో నాలుగు కండువాలు మార్చి పదవులు దక్కించుకున్నాడని,ముప్పైఆరు సంవత్సరాలుగా ఏ పదవి ఆశించకుండా వర్గీకరణ సాధించాలనే సంకల్పంతో అన్ని పార్టీల ప్రదానమంత్రులు వర్గీకరణకు అనుకూలంగా స్పందించే వరకు పోరాటాలు చేసామని అన్నారు. ముల్లు అంనతరాములు , జి వెంకటస్వామి కుటుంబలే వర్గీకరణ అడ్డుకుంటున్నాయని,కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ



తర్వాత ఏకకాలంలో మూడు పదవులు తెచ్చుకున్నది మాలలే అని గుర్తు చేశారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేల గొంతులు, లక్షల డప్పుల ప్రదర్శన కి లక్షలాదిగా డప్పులతో హైదరాబాద్ కి తరలిరావాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, సీనియర్ నాయకులు సందేల శ్రీనివాస్ మాదిగ ,మంద శంకర్ మాదిగ మీసాల గణేష్,దుబ్బ దానయ్య మాదిగ ,బోయ లింగస్వామి మాదిగ, జేరిపోతుల కరుణాకర్ మాదిగ, కొల్లూరి హరీష్ మాదిగ కోళ్ల జహంగీర్ మాదిగ ,నాగరం అంజయ్య మాదిగ బండారు రవివర్ధన్ మాదిగ ,బట్టు రామచంద్రయ్య మాదిగ బర్రె జహంగీర్, వేముల అశోక్ ,కనుకుంట్ల జయ ,రేణుక , నరికడప మధు మాదిగ ,సిర్పంగా సుభాష్ సిర్పంగా శివలింగం ,గందమల్ల మనోజ్ మాదిగ కొల్లూరి రాజు, దర్గాయి హరిప్రసాద్, బండారు శివశంకర్ మాదిగ ,కనుకుంట్ల రమేష్ కోటి, మెడి కొటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

*మోతె... జనవరి 31 ప్రభాత వార్త..*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతూ ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ రాక్షస పాలన పాలిస్తుందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో గెలుపొందాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కాలంలోనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రానున్న కాలంలో స్థానిక



సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలని కార్యకర్తలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలురి వెంకటేశ్వరరావు, మండల నాయకులు మద్ది మధుసూదన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కొండ వెంకన్న, పల్స్ మల్సూర్, యూత్ అధ్యక్షులు జానీ పాషా, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, నాయకులు నూకల శ్రీనివాస్ రెడ్డి, దేవల నాయక్, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లపల్లి ముత్తయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తులు కాపాడాలి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణ మున్సి పా లిటీ లేఅవుట్ స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబల్ల నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో స్థానిక నాయకులతో కలిసి మున్సి పాలిటీ ఆస్తుల వివరాలు ఇవ్వాలని ఆర్.టి.ఐ చట్టం ద్వారా దరఖాస్తు చేసి అనం తరం ఆయన మాట్లా డుతూ మున్సిపాలిటీ ఆస్తుల అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక రిపై ఉందన్నారు. లేఔట్ స్థలాలు రక్షించాల్సిన నాయకులే బాక్షిస్తూ పబ్బం గడుపుకుంటు న్నారని విమర్శించారు. మున్సిప ల్ ఆస్తుల ఆక్రమణపై పూర్తి స్థాయి విజిలెన్స్ విచారణ జరి పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ హరీష్, గుండా గోపి, నాగేంద్రచారి పురాణం గోపి, విజయ్, రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు...

## వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

*నేరేడుచర్ల జనవరి 31. నేరేడుచర్ల*



లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవి వనితా క్లబ్ లఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ సందర్భంగా వాసవి మాతాకు సారే చీర సమర్పించి ప్రత్యేక అభిషేకాలు వాసవి మాత పారాయణం కుంకుమ పూజలు అత్యంత సాంప్రదాయం సిద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జిల్లాపిఆర్ఓ గరిణె అరుణకుమారి, జిల్లా పండగలు సాంప్రదాయాల ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత, అమ్మకు గౌరవం జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీప్రసన్న, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఐతా సుమంత్, వనితా క్లబ్ కోశాధికారి చెరుకు కవిత, వాసవి క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, తాళ్లూరు శీను, మాశెట్టి సైదయ్య, చందా కిషన్, వనితా క్లబ్ సభ్యులు పోలిశెట్టి సంధ్య, ధనలక్ష్మి, సింగిరికొండ ఇందిరా, రేపాల రాజ్యలక్ష్మి, టి పద్మ, రజిత, కందిబండ రోజా, కందిబండ నర్మద, సిహెచ్ మాధవి, కే శైలజ, ఎన్ పద్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి సమావేశానికి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త*



మాదిగల వర్గీకరణే లక్ష్యంగా ఫిబ్రవరి 7న హైద్రాబాద్‌లో నిర్వహించే లక్షలాది డప్పులు.. వేలాది గొంతులు అన్న కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం శుక్రవారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి చౌటుప్పల్ నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ర్యాలీని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్, బోయ లింగస్వామి, ఊదరి వెంకటేష్ మహాజన్, ఎర్ర శంకర్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతం, ఆరుట్ల లింగస్వామి, బర్రె సుధాకర్, ఊదరి నర్సింహా, బొడ్డు పరమేష్, ఎరగ్రుంట వెంకటేశం తదితరులున్నారు.

## ఘనంగా గోపూజా మహోత్సవం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి31, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామం లోని శ్రీ ఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో గో పూజ ను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.శుక్రవారం స్వామివారి ప్రాతఃకాల పూజ, నిత్య అర్చనల అనంతరం గోవును అలంకరించి గోపూజ మహోత్సవం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ పూజల్లో దాతలు నాళం శ్రీనివాసరావు రమణ, యరగాని అశోక్ దుర్గ భవాని దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు శ్రీ వేణుగోపాలస్వామి దర్శనం, తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, నాగేశ్వరరావు, మేకపోతుల వెంకన్న, యరగాని గోపాలం,యరగాని రామస్వామి, గూడెం నాగలింగం, చీకూరి నారాయణ, యరగాని వెంకటేశ్వర్లు, మిగడ కోటయ్య, మేరిగ మట్టపల్లి, సతీష్. వెంకన్న, వెంకట్ రెడ్డి,జస్విత్ ,ఆదిత్య, లిఖిత్ రామ్ గౌడ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్ డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వాలి

**ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్**

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలో వివిధ రైస్ మిల్లులో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురు వారం హుజూర్ నగర్ పట్టణ లోని, పారుబాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యొక్క వేతన ఒప్పంద అమలు విషయమై పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డిం గులో అధ్యక్షులు పోలిశెట్టి నర సింహారావు, మాజీ అధ్యక్షులు గెల్లి అప్పారావు కార్మికుల పక్షాన ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, టిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్,, సిఐటియు తరఫున జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, టి ఎన్ టి యు సి తరఫున శీతల రోశపతి పాల్గొన్నారు., ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు 12 గంటల పని విధానం అమలు చేయడం మానుకోవాలని 8 గంటల పని విధానం కొనసాగించాలని కోరారు. కార్మికులకు పిఎఫ్ తోపాటు వేతనాలు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లం కొండ గురవ య్య, సలిగంటి జానయ్య, సల్వాది సైదులు, పర్వతాలు గుండెబోయిన ఎంక న్న, ఎర్రయ్య, ఇతర కార్మికులు పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ హయంలో..భూ నిర్వాసితులకు న్యాయం జరగలేదు

## -ఉద్యోగాల కల్పన చర్చ పేరిట మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు కొత్త డ్రామా

మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త

బిఆర్ఎస్ హయంలో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ భూ నిర్వాసితులకుసరైన న్యాయం చేయకుండా..ఇప్పుడు ఉద్యోగాల కల్పన చర్చ పేరిట కొత్త డ్రామాకు బిఆర్ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెర తీశారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, భూ నిర్వాసితుల్లో కొంతమంది..ప్లాంట్ సమీపంలోని తాళ్లవీరప్పగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గడిచిన పదేళ్లపాలనలో వైటిపిఎస్ భూ నిర్వాసితులకు అన్యాయం చేసి తమ బినామిలకు కాంట్రాక్టులు ఇప్పించి ఇప్పుడు ఎందుకు వస్తున్నారనిప్రశ్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా యూత్ సిద్ధునాయక్ మాట్లాడారు. ప్లాంట్ నిర్మాణంలో మోదుగులకుంట, కపురతండ, తాళ్లవీరప్పగూడెంతదితర గ్రామాల నిర్వాసితులకు బిఆర్ఎస్ హయంలో ప్యాకేజ్ పూర్తిస్థాయిలో అందలేదన్నారు. అఫీసర్లను భయభ్రాంతులకు గురి చేసిభూములు లేకపోయినా బిఆర్ఎస్ నాయకుల పేర్లు నిర్వాసితుల జాబితాలో ఎక్కించి , జాబ్‌కార్డులు ఇప్పించారని



ఆరోపించారు.తమ ప్రభుత్వంలోకి వచ్చి వంద రోజులు దాటకముందే నిర్వాసితులకు 160మందిలో 133మందికి జాబ్‌లు ఇప్పించేందుకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరసన పై సమాచారం అందుకున్న వాడపల్లి ఎస్ఐ హరికృష్ణఘటన స్థలానికి చేరుకొని నిరసనకారులతో చర్చించి విరమింపజేశారు. ఈ ఆందోళనపై సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుదామరచర్లకు వచ్చి వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయికింది చిన కోటయ్య, కేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకులు శివచరణ్‌నాయక్, శివ, కిషన్‌నాయక్, వెంకటేష్, మోహన్‌రెడ్డి, కోటిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.




# పశు గణనకు సహకరించాలి

## డాక్టర్ విశ్వేశ్వరరావు

మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త



ఐదేళ్లకొకసారి చేపడుతున్న పశుగణనకు రైతులు సహకరించాలని నల్లగొండ పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ విశ్వేశ్వరరావు, మిర్యాలగూడ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్‌రావులు కోరారు. శుక్రవారం మిర్యాలగూడ క్లస్టర్ సమావేశంలోవారు పాల్గొని మాట్లాడారు. రైతులందరూ తమ పశువుల వివరాలను గణన అధికారులకు అందజేయాలని కోరారు. ఫిబ్రవరినెలాఖరివరకు జరిగే గణలో మండలంలో 6450 ఇండ్ల సమాచారాన్ని ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అలగడప పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, పశువైద్యాధికారులు స్వప్న, సందీప్‌కుమార్, అశోక్, మేష్యానాయక్, జ్ఞానేశ్వర్‌ప్రసాద్,వీఎలు ఎండి నజీర్, భాగ్యలక్ష్మి, జెవివోలు ఎంఎ జానీపాషా, కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్లు డి.నాగరాజు, కృష్ణ, అసీంహుస్సేన్, వేణు,శ్రీకాంత్, శుభాన, గోపాలమిత్రలు ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్‌కు ఘన నివాళులు

మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త



ప్రజా గాయకుడు గద్దర్ 76వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, తాళ్లపల్లి రవిఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో తన ఆటపాట మాటల ద్వారా ప్రజలను చైతన్యపర్చిన గొప్ప కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముంఢ్లగిరికాంతయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్,మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్,మాలమహానాడు రాష్ట్ర నాయకులు ఎలిజాల ఏడుకొండలు, నాగటి గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే కుటుంబ నియంత్రణ

త్రిపురారం. ప్రభాతవార్త:



సామాజిక రుగ్మతగా మారిన గుడుంబా నియంత్రణ ప్రజల చ కూడిన ప్రజా భాగస్వామ్యం తోనే సాధ్యమని హా లియా ఆబ్కా రి సిఐ కల్పన అన్నారు. ఆబ్కా రి శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆబ్కా రి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అనుమానాస్పద పలు గ్రామాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని లోక్యతండకు చెందిన ధానావత్ బుల్లి పై సారా కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ పంపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో" గుడుంబా దాని దుష్ప్రభావాల"పై నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారీ, నిల్వ, విక్రయాలతో పాటు నల్ల బెల్లం రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. ప్రజలందరూ సామాజిక బాధ్యత తో గుడంబా నియంత్రణపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆబ్కా రి ఎస్ఐ లు జక్కి రాంబాబు, సంపత్ కుమార్, సిబ్బంది శ్రీను, వసంత, జహంగీర్, రహీం తదితరులున్నారు.

# కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ అభివృద్ధికి నిధులు పెంచాలి

వేములపల్లి, జనవరి 31: ప్రభాతవార్త



:జనాభాలో నూటికి 70 శాతం పైగా వ్యవసాయం మీద ఆధారపడుతున్నారు బడ్జెట్లో నిధులు మాత్రం నామమాత్రంగా కేటాయించుతున్నారు 2022 రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని పాలకులు అన్నారు కానీ రెట్టింపు కాకుండా అప్పులు మాత్రం రెండింతలు అయ్యాయి వివిధ రకాల పంటలకు కంది వేరుశనగ మిర్చి పత్తి మొక్కజొన్న ఇతర చిరుధాన్యాలకు ధర దారుణంగా పడిపోయి రైతులు అప్పులు కురుకుపోయినారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరలను ప్రస్తుత పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా ప్రకటించాలని అట్లాగే కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీల ప్రకారంగా రైతుల సమస్యలను నెరవేర్చాలని ఈరోజు వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు పాల్యాయి రామి రెడ్డి గారు ఆరోపించినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు పాధురుశేఖర్ రెడ్డి రొండి శ్రీనువాస్ మండల నాయకులు పుట్టల సైదులు వడ్డగాని సైదులు ఐతగాని విష్ణు నారాయణ రెడ్డి వెంకటేశ్వర్లు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

# పరువు హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి

## -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న

మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త




సూర్యాపేటలో ఈనెల 26న జరిగిన వడ్డకొండ కృష్ణ అలియాస్ బంటి పరువు హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూతమ చెల్లిలిని ప్రేమించి ప్రేమ వివాహం చేసుకొని తన కళ్లేదుటే కాపురం పెట్టాడనే కసితో మృతుడు కృష్ణను పాశాచికంగా హత్య చేసినమృతుడి భార్య తరపు బంధువులను, ఘటనలో పాల్గొన్న అందర్నీ ఖచ్చితంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలుచేపట్టాలన్నారు. అదే విధంగా మృతుడు కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆయన వెంట అందుగుల సైదులు, సుధాకర్, అశోక్,విజయ్‌కుమార్‌లున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలి సూర్యాపేట జిల్లా ఆర్ టి ఓ సురేష్ రెడ్డి

నేరేడుచర్ల, జనవరి31 ప్రభాతవార్త

ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూర్యాపేట జిల్లా ఆర్ టి ఓసురేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్లని శ్రీవాణి స్కూల్ లో కరస్పాండెంట్ కొంతం సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రతా మాసోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రహదారిపై వెళ్ళేటప్పుడు ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించాలని , కారు లో ప్రయాణించే ప్రయాణికులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. పాదాచారులు జీబ్రా క్రాసింగ్ మీదుగా రోడ్డు దాటాలని, లేని పక్షంలో రోడ్డుకు ఇరువైపులా చూసుకొని దాటాలని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలు అయి మరణించిన వారు 80 శాతం ఉన్నారని, తలకు గాయాలై మరణించకపోయినట్లైతే సంవత్సరాల కొద్ది కోమాలో ఉండే అవకాశం ఉందని అన్నారు. డబ్ల్యూహెచ్ఓ చేసిన సర్వే ప్రకారం 2023 24 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య దాదాపు 1.70వేల ఉందని అన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ఒకవేళ నడిపినట్లైతే వారి తల్లితండ్రుల మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు, రోడ్డు ప్రమాదాలు జరగడానికి ఎంతో సమయం పట్టదని, రెప్పపాటు కాలంలోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ లు జయ ప్రకాష్ రెడ్డి, ఆదిత్య, రాజ్ మహ్మద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ లు విక్రమ్ కుమార్, సతీష్ కుమార్, చరణ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపోరాటంలో సిపిఎం పార్టీ ఉద్యమాలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పోరాటంలో సిపిఎం పార్టీ ఉద్యమాల్లో ముందుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్‌పట్టణంలోని 4వ శాఖ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం సంగారెడ్డిలో జరిగిన సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలలో ప్రజా సమస్యలపైపోరాటాలకు ఎన్నో తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో అన్ని సామాజిక వర్గాల సమస్యలపై దశలవారీ పోరాటానికి సిద్ధపడుతున్నట్లు తెలిపారు. మతోన్మాదం,మనువాదంపై పోరు చేస్తునే రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మేధావివర్గంతో కలిసి నడుసా_మని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చి న ఆరు హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధమవుతామని తెలిపారు. రైతులకు చెందిన భూముల సర్వే నెంబర్ల



సరిచేయాలని వారికి రైతుబ ంధు, రైతుభరోసా అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మ ం,నాయకులు వట్టెపు సైదులు,శీలం శ్రీను,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,నర్సింగ్ లింగమ్మ,శాఖ కార్యదర్శులు రేపాకుల వీరస్వామి,దుగ్గి వేణు,ఇందిరాల నర్స య్య,రేపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి మాత శోభాయాత్ర

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో శు క్రవారం వాసవిమాత అమ్మవారు ఆత్మార్పణ చేసుకున్న దినోత్స వం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకత్వంలో పట్టణంలో వైశ్యభక్త బృందం మహిళలు, పురుషులు సాంప్రదాయ దుస్తులు ధరించి పట్టణంలో అమ్మవారి విగ్రహాన్ని జై వాసవి జైజై వాసవి అని నినాదాలు చేస్తూ పట్టణంలోభారీ ఊరేగింపు నిర్వహించారు. ఉదయం 7గం.లకు 102 గోత్రాలతో అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి అనంతరం పట్టణంలో వాసవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కోలాట బృందాలతో అన్నమయ్య భజనబృందం ఆట పాటలతో ఊరేగింపు వాసవి సత్రం వరకు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళ భక్తులు కుంకుమార ్చన,పుష్పాలతో సహస్రనామార్చన, కలశ,నవగ్రహ స్థాపనతోపాటు వాసవి హోమ ం, పూర్ణాహుతి, మంగళనీరాజనాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఒరుగంటి నర్సింహారావు,వైస్



ప్రెసిడెంట్,మాజీ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు,వర్తక సంఘం అధ్యక్షులు నీరుమళ్ల నర్సింహారావు,ఆంజనేయస్వామి దేవస్థాన అధ్యక్షులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు,గెల్లి రామారావ ు,అశోక్,గౌ రి,స త్యనారాయణ,రాములు,మహేష్,శ్రీనివాస్,ఆర్యవైశ్య మహిళ మండలి అధ్య క్షులు వంకాయల పద్మ ావతి,ఆరేటి వెంకటలక్ష్మి,వాసవిక్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు,కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు(కొండలు),కోశాధికారి ఉప్పలవెంకటేశ్వర్లు,వనితా లెజెండ్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి ఝాన్సీ రాణి,ప్రవల్లిక,కోశాధికారి కొండా లీల,శోభారా ణి,రాజ్యలక్ష్మి,ఇందిర,పద్మావ తి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే వేసవిలో పట్టణంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- గ్రామాలలో, పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మున్సిపాల్టీ పరిధిలో లే అవుట్ స్థలాలు రక్షణకు ప్రత్యేక చర్యలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

వచ్చే వేసవిలో త్రాగునీటి ఎద్దడి పట్టణంలో తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపాల్టీ ప్రత్యే క అధికారి, అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీలో పురపాలక సంఘం విభాగ అధిపతులతో, మున్సిపల్ వార్డు అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించి మాట్లాడుతూ మున్సిపాల్టీలో 2024-2025 ఆర్థిక సంవత్స రం ఆస్తి పన్ను ఇంటి, నీటిపన్నులతోపాటు వ్యాపార లైసెన్స్‌ల పన్ను వందశాతం వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలో లే అవుట్ స్థలాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్‌ఆర్‌ఎస్ స్కీంకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో వెంటనే పూర్తి చేయాలని కోరారు. పట్టణంలో,వార్డులలో ప్రతిరోజు పారిశుద్ధ ్యం మెరుగుపరచడంతోపాటు చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని విభాగాల



అధికారులు స క్రమంగా పని చేయాలని ఆదేశించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అధికారులు ఎన్నికల కోడ్‌కు లోబడి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అశోక్,మున్సిపల్ ఏఈ వినోద్‌కుమార్,జెపివో శ్రీధర్‌రెడ్డి,పట్టణవార్డు అధికారులు,ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాపురంలో ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే

- సర్వేను పరిశీలించిన డీఎల్‌పివో, తహసిల్దార్

మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శు క్రవారం ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్వే చేస్తున్న కార్యక్రమాన్ని డీఎల్‌పివో యాదగిరి, తహసిల్దార్ జ్యోతి పరిశీలించారు. ఈ సర్వే కార్యక్రమంలో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, కార్యదర్శులు దొంతగాని శ్యామ్‌కుమా ర్,ఆకాశపు పవన్‌కుమార్,షేక్ మోషిన్,కనిశెట్టి నాగేంద్రబాబు,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు మహ్మద్ మోషిన్‌బాబా,హసావత్ సుశీల,యూసఫ్,నర్సింహారావు,శేఖర్‌బాబు,సునీల్‌తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీలో న్యాయం చేయాలి

మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక దళితులు 20 కుటుంబాలకు చెందిన వారు నిరసనలు వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో తాము పనులు చేస్తున్నప్పటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో తమ పేర్లను ఎంపిక చేయలేదని, ఉపాధి హామీ రికార్డులలో తమ పేర్లు లేవని, అందుకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మంజూరు చేయడం లేదని లబ్ధిదారుల ఎంపికలో మాకు తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పనుల్లో తాము పని చేస్తున్నా మని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకం తమకు మంజూరు చేయాలని మా నిరుపేద కుటుంబాలకు న్యాయంచేయాలని అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

## హుజూర్ నగర్ వార్త

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావుకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ బిఆర్‌ఎస్ పట్టణ యువ నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి,మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు, మాజీ విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు ఆత్మీయ సన్మానంచేశారు. పార్టీ తరపున కౌన్సిలర్‌గా, వైస్ చైర్మన్‌గా పని చేసి పదవీ కాలంలో పట్టణాభివృద్ధికి కృషి చేసినందుకు పార్టీ తరపున సన్మానించినట్లు మంత్రులు కేటిఆర్,జగదీష్‌రెడ్డి లు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులను సమన్వయం చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రులు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, రాష్ట్ర నాయకు లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ తర్వాత సామాజిక సేవ చేయాలి

- మాజీ ఎంఈవో దేవదానం



హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

ఉద్యోగ పదవీ విరమణ అనంతరం విద్యార్థులకు చేతనైనంత సామాజిక సేవలో వరుమారి జయవాణిదేవి పాల్గొనాలని మాజీ ఎంఈవో ఎంబి.దేవదానం అన్నారు.శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరుమారి జయవాణిదేవి పదవీ విరమణ కార ్యక్రమంలో పాల్గొని ఆయన మా ట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుడు పెనుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూవృత్తిని దైవంగా భావించి పనిచేసిన గొప్ప వ్యక్తి జయవాణిదేవి మేడమ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం జయవాణిదేవి మే డమ్ ని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. సీనియర్ ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈకార ్యక్రమంలో హెచ్ ఎం జహూరే ఆలం,ఇంఛార్జ్ హెచ్‌ఎం శ్రీమతి జయప్రద,ఉపాధ్యాయులు శ్రీదేవి,వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకరం ావు,ప్రసాద్,విజయలక్ష్మి,శైలజ,శేషగిరి,అన్వేష్,బివిఎల్.అరుణరాణి,జనార్ధన్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి,శేఖర్,ముని ్,నాగేశ్వరరావు,శ్రీకాంత్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు

*తుర్కపల్లి ,జనవరి 31 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభ పటవ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాలతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ను ఆన్లైన్ మోడులో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, శాస్త్రీయ విజ్ఞానం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయని ,విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మరింత విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ప్రథమ స్థానంలో బానోతు తరుణ్ నాయక్ పీజీ ఎంఎస్ తుర్కపల్లి, ద్వితీయ స్థానంలో పెండెం శ్రీ లక్ష్మీ ప్రసన్న జడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి,



తృతీయ స్థానంలో కోట శృతి జెడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి చెందిన విద్యార్థులు గెలుపొందారు. ఈ విద్యార్థులకు సత్కరించారు .ఈ విద్యార్థులకు ఫిబ్రవరి 4న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసచారి ,కోట నవీన్ కుమార్, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్, భాషెట్టి విష్ణు, విశ్వేశ్వరరావు, రేణుక పాల్గొన్నారు

# విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

## -సీఐ ఎలగొండ కృష్ణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ ఎలగొండ కృష్ణ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ పాఠశాల విద్యార్థులకు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల యొక్క తల్లిదండ్రులు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగించాలి, ఎందుకు ఉపయోగించాలో అదేవిధంగా కారులో ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని వాటి వల్ల ఉపయోగాలు తెలియజేశారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ముందు వాహనాల వేగం గురించి అదేవిధంగా పాఠశాల విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు వారికి ఏర్పడే ఇబ్బందుల



గురించి స్థానిక ట్రాఫిక్ సిఐ దృష్టికి తెలియజేయగా వెంటనే స్కూల్ ముందు బ్యారికెట్స్ ఏర్పాటు చేసి వాహనాల వేగం నియంత్రిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి, సలీం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మార్కండేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ప్రారంభం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మార్కండేశ్వర స్వామి దేవాలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం పవిత్రోత్సవాలు ప్రారంభం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, గుర్రం కృష్ణ, ఇంజమూరి యాదగిరి, చెక్క వెంకటేశం, వనం కృష్ణ ,జిట్ట చంద్రమోళి, మెరుగు యాతి నందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్, పెండెం పాండు, బడుగు బాలమణి గుండు జయలక్ష్మి, దునుక చంద్రమతి , పోట్టబత్తిని శిరీష, దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ



దోర్నాల కృష్ణ పంతులు, బ్రహ్మశ్రీ రుద్ర పాండురంగ శాస్త్రి, దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్ పంతులు, బొమ్మ పాండు పంతులు, మేకల నరేందర్ పంతులు, చెరుపల్లి భాస్కర్ పంతులు, రుద్ర అక్షయ కృష్ణ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్శర్మతోపాటు అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరమార్శ

*చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త*

ఇటీవల అమెరికాలో దుండగుల చేతిలో హత్యకు గురైన కొయ్యలగూడెంకు చెందిన కొయ్యడ రవితేజ కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హోమియో వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా॥చినుకని శివప్రసాద్ పరమార్శించారు. మృతుడి తండ్రి ఆరోగ్య పరిస్థితులను సమీక్షించి అవసరమైన హోమియో మందులను అందజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కారక్రమంలో అధ్యక్షులు చినుకని యువరాజు, బండ శేఖర్, అంతటి నరేష్ తదితరులున్నారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

*రామన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త*

స్థానిక మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ మార్గ నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్గా నీల స్ఫూర్తి, డీఈవోగా గొరిగే బావిక, ఎంఈవోగా ఏళ్ల భవిత, కరస్పాండెంట్ గా ముడిపల్లి దీక్షిత, ప్రిన్సిపల్ గా ఫహమీదా వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరికీ బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని, ఉపాధ్యాయుడు ప్రతి పిల్లవాడిని అర్థం చేసుకొని తరచూ వాళ్ళని ప్రేరేపిస్తూ వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తులను వెలికి తీసే ప్రయత్నం చేయాలని ఇది ప్రతి ఉపాధ్యాయుడి భాధ్యత అని తెలియచేసారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







# రైతులపై ఇంత,వివక్ష కోపమెందుకు

*రాజాపేట, జనవరి 31 ప్రభాతవార్త*

రాజపేట మండలానికి అక్కరకు రాకుండా పోతున్న పొట్టిమర్రి



వాగు నీరు చూస్తే గుండె తరుక్కుపోతుందని, రెండు వారాలుగా రాజపేట మండల రైతు జేఏసీ నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ స్పందించకపోవడం బాధాకరమని, రాజపేట మండలంలో రైతుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని రాజపేట మండలం రైతు జేఏసీ గౌరవాధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ గుంటి మధుసూదన్ రెడ్డి లు అన్నారు. రాజపేట మండలంలోని అన్ని గొలుసు పట్టు చెరువులకు 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందించాలని లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాకు తప్పదని హెచ్చరించారు. రాజపేట మండలం రైతు జేఏసీ అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, శంకర్ రాజశేఖర్ రెడ్డి బీరప్ప, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, రైతులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు

# నేటినుండి మూడు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

## సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ సుమిత్

*రాజాపేట, జనవరి 31 ప్రభాతవార్త*

గోదావరి నీటి సరఫరా లో భాగంగా రాజపేట మండలానికి వచ్చే 400 డి. ఐ. పైపులైను బేగంపేట వాగు వద్ద ధ్వంసం అయిందని అట్టి పైపులైను మరమ్మత్తులు చేయడానికి మూడు రోజులు సమయం పడుతుందని ధీంతో వచ్చే మూడు రోజులు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ, తేదీ వరకు గోదావరి నీటి సరఫరా నిలిపివేస్తున్నందున ప్రజలు, ప్రతినిధులు నాయకులు గమనించాలని భువనగిరి మిషన్ భగీరథ శాఖ డివిజన్ సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ సుమిత్ శుక్రవారం తెలిపారు.

# షీలా అవిలేను కు న్యూఢిల్లీ తెలుగు సాహిత్య కళా పీఠం ఆహ్వానం

*తుంగతుర్తి జనవరి 31 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెలుగు పెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షీలా అవిలేను కు న్యూఢిల్లీలో జరిగే తెలుగు సాహిత్య సంస్క ృతిక కదంబం కార్యక్రమంలో అష్టావధానం సాహితి ప్రక్రియలో పుచ్ఛకునిగా పాల్గొనుటకు ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 7 నుండి 10 వరకు నిర్వహించే" తెలుగు సాహిత్య సాంస్క ృతిక కదంబం " కార్యక్రమంలో "అష్టావధానం సాహితీ ప్రక్రియలో పృచ్ఛకునిగా పాల్గొనడంతో పాటు కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేయనున్నారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉషారాణి , తోటి ఉపాధ్యాయ బృందం, మరియు మనం వికాస వేదిక అధ్యక్షులు, ప్రముఖ కవి శ్రీ పెద్దిరెడ్డి గణేష్, సాహితీవేత్తలు జి వెంకటేశ్వర్లు., శీలిగితి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరన్న, జే సుధాకర్, కే ప్రభాకర్ తదితరులు అభినందనలు తెలిపారు .

## ప్రమోషన్ పై నిజామాబాద్ కు బదిలీ

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మార్కెట్ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీధర్ ప్రమోషన్తో శుక్రవారం నాడు గ్రేడ్2 కార్యదర్శిగా నిజామాబాద్ మార్కెట్ కు వెళుత న్నారు ఈయన తిరుమలగిరి మార్కెట్ కార్యదర్శిగా మూడు సంవత్సరముల నాలుగు నెలలు పని చేశారు ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ట్రాన్స్ఫర్లు సహజమని ఉద్యోగంలో భాగంగా నేడు బదిలీపై పదోన్నతుతో వెళ్తున్నామని ఆయన అన్నారు వ్యాపారస్తులు అందరూ సహకరించుటకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు



రాపాక సోమేష్ శరీరాల సుధాకర్ తాటిచెట్టు రమేష్ పయ్యముల వెంకన్న దామర ఉపేందర్ సూపర్ శివ వ్యాపారస్తులకు గుమస్తాలకు కార్మికులకు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## ఎమ్మార్పీఎస్ సభకు బయలుదేరి వెళ్లిన అనుబంధ సంఘాల నాయకులు

*.నూతనకల్.. జనవరి 31 ప్రభాత వార్త..*

ఈనెల 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగే ఎమ్మార్పీఎస్ సభకు మండలం నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు శుక్రవారం భారీగా బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన నిర్వహించే సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పద్మశ్రీ అవార్డు వరించిన తరువాత మందకృష్ణ మాదిగ మొదటిసారి సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావడం ఈ సభకు ప్రత్యేకతను సంతరించుకున్నదని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాదిగ,మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మణ్, గంట రవిశంకర్, కోశాధికారి మాదాస్ దయాకర్, మహిళా జిల్లా విభాగం నవల,యశోద, కొమ్ము విజయలక్ష్మి, నాయకులు పాల్వాయి మహేష్, గణేష్, శ్రీకాంత్,డప్పు శ్రీను,నాయకపు మల్లేష్,ఇరుగు కిరణ్,ఘంట రామకృష్ణ, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దరన్న జయంతి



*తుంగతుర్తి. ఫిబ్రవరి 1. ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దరన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, సర్గం మల్లయ్యలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన కాళ్లకు గజ్జెలు కట్టుకొని ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి అహర్నిశలు కృషి చేశారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగా గద్దరన్న జయంతి వేడుకలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎనగందుల సంజీవ, గుడిపాటి కిరణ్, రామ్మూర్తి, చంద్రయ్య, మట్టపల్లి లింగయ్య, కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

*. నూతనకల్.. జనవరి 31 ప్రభాత వార్త.*



విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాలు ఎంపీడీవో సునితలు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో కస్తూరిబా స్కూల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించి అనంతరం వంట గదిలోని సామాగ్రిలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు కస్తూరిబా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి

*తుంగతుర్తి జనవరి 31 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన తండ రాజయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రాజయ్య మృతి దేహానికి నివాళులర్పించి నా అనంతరం ఆయనమాట్లా డు తూ జీవనోపాధి కోసం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ పేద కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయము 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్. గీత కార్మిక సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్. సొసైటీ అధ్యక్షులు వెలిశాల వెంకటరత్నం. సంఘం నాయకులు మామిడి సోమయ్య. పులుసు సోమయ్య. బింగి వెంకటేశ్వర్లు .పులుసు యాదగిరి. గుండగాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ గా శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

*మోతె.. జనవరి 31 ప్రభాతవార్త*



..మోతె మండల నూతన తహసిల్దార్ గా శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సూ ర్యాపేట ఆర్డీవో కార్యాలయం నుండి బదిలీపై మోతెకు రావడం జ రిగిందని .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకుఅందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు

## 6 గ్యారంటీలను అమలు చేయాలి

*తుర్కపల్లి, జనవరి 31 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తామన్న ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు వంటి పథకాలను జనవరి 26న రాష్ట్రమంతటా అర్హులందరికీ ఇస్తామని చెప్పి మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకొని ఇచ్చారని అన్నారు. రాష్ట్రం మొత్తం తక్షణమే పథకాలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్ ,మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మారాయన గౌడ్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బబ్బొల్లు నరసింహ, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్ పాషా, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి బిక్షపతి, గోర్ల రామచంద్రం, జక్కుల వెంకటేశం,, భీమారం కనకయ్య, వల్లకాటి వెంకటేశం, ఆకుల శ్రీను, ఆకుల భాస్కర్, పాముల ప్రవీణ్ ,బత్తుల అనిల్ ,సురేష్ నాయక్ ,శ్రీకాంత్ నాయక్ , గోనె విజయ్, గుండెబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, బినారం నర్సింలు, పాల్గొన్నారు



## రాజపేట మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ టెస్ట్ పోటీలు.

*రాజాపేట, జనవరి 31 ప్రభాతవార్త.*



ఫిజికల్ సైన్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజపేట ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 21 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన అభిరామ్ ప్రథమ బహుమతి, రాజపేట ఉన్నత పాఠశాలలకు చెందిన బి. శరణ్య ద్వితీయ స్థానం, చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముంతాజ్ తృతీయ బహుమతి దక్కించుకున్నా రు. ఈ కార్యక్రమంలో రాజాపేట కాంప్లెక్స్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, వివిధ పాఠశాలల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు దుడుకు జానయ్య, శ్రీనివాసచారి, పలుగుల రాజు, నవీన్, సత్యానంద్, పారిజాత, మాధవి లత, రాంప్రసాద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భిక్షం మృతి బాధాకరం

*మోతె.. జనవరి 31 ప్రభాతవార్త.*



.భిక్షం మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిక్యా తండ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త భానోతు రమేష్ గారి తాత భిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, నాయకులు నూకల యుగంధర్ రెడ్డి, మద్ది మధుసూదన్ రెడ్డి, బానోతు బాబు నాయక్ రమేష్ నాయక్, దేవులా నాయక్, బోడ గణేష్, పల్స మల్సూరు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త

రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నిలక్లో బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి మండల అధ్యక్షునిగా ఎన్నికైన కైరంకొండ అశోక్, మున్సిపాలిటీ అధ్యక్షురాలిగా ఎన్నికైన కడారి కల్పనలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవంలోని మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించచడంతో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పాలకుర్ల జంగయ్య, ఊడుగు యాదయ్య, కాయితి రమేష్,



శాగ చంద్రశేఖర్‌రెడ్డి, వనం ధనుంజయ్య, తడక సురేఖ, గోశిక నీరజ, ఉబ్బు బుచ్చయ్య, అమృతం దశరథ, రవీందర్, మునగాల రాజశేఖర్‌రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, అల్మాసిపేట గౌతమ్, రాపోలు సోమశేఖర్, అంజయ్య, పి.శ్రీనివాస్‌రెడ్డి, సృజన్‌కుమార్, వినయ్‌రెడ్డి తదతరులున్నారు.

## ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

## సూర్యాపేటకు తరలి వెళ్లిన కళాకారులు

గరిడేపల్లి జనవరి 31 ప్రభాతవార్త



గరిడేపల్లి మండలం నుంచి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు పిట్ట పిచ్చయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సంస్క ృత ప్రదర్శన సభకు శుక్రవారం కళాకారులు ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గరిడేపల్లి లో కళా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. 100 మంది కళాకారులతో ఎంఆర్పీఎస్ మండల నాయకులు ప్రదర్శనతో తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడవల్లి బాటసారి, రాష్ట్ర నాయకులు కడప దేవాదానం, మందబిక్షం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్లందరికీ హెల్త్ కార్డులు అమలు చేయాలి

నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్రంలో పెన్షనర్లకు దశాబ్ద కాలం క్రితం ఇచ్చిన హెల్త్ కార్డులు ఆమోదించడం లేదని ప్రభుత్వం వెంటనే పెన్షనర్లందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య డిమాండ్ చేశారు, విశ్రాంత ఉద్యోగులు హక్కులతో పాటు సమాజా సేవలో ముందుంటామని, సమాజంలోని పేదవారికి అన్నదానము వస్త్రధానము చేస్తున్నట్లు, నిరుపేద విద్యా ర్థులకు పుస్తకాలు అందిస్తున్నట్లు, రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, మండల గౌరవ అధ్యక్షుడు చావా వీరభద్రరావు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కార్యదర్శిపోత ఎగంటిసత్య నారాయణ, కోశాధికారి జి సుభాష్ చంద్రబోస్, జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా కౌన్సిలర్లు జిలకర రామస్వామి ,జిల్లా రెడ్డి వీరారెడ్డి, భవన నిర్మాణ కమిటీ అసోసియేట్ అధ్యక్షుడు కొప్పుల రంగారెడ్డి, కార్యదర్శి బండి బుద్ధారెడ్డి, పో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, మోత్కూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి

గరిడేపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

ఉద్యోగులు పదవి విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని రాయిని గూడెం పిఎసిఎస్ సహకార సంఘం లో అనేక హోదాలలో విధులు నిర్వహించి స్టాఫ్ అసిస్టెంట్ గా శుక్రవారం పదవి విరమణ పొందిన కేశగాని వెంకటేశ్వర్లకు సహకార సంఘం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది, పాలకవర్గంతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగా పనిచేసిన అధికారులను సిబ్బందిని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని తెలిపారు. రాయినిగూడెం సహకార సంఘం లో పనిచేసిన వెంకటేశ్వర్లు సహకార సంఘం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని తెలిపారు.సహకార సంఘం సభ్యత్వం ఉన్న రైతులకు



స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందించి సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించారని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ నిడిగొండ కనకయ్య,సంఘం డైరెక్టర్లు మంగళగిరి కృష్ణ,చనగాని సాంబయ్య,బానోతు సైదులు,జాల వీరస్వామి,బొల్లెపల్లి రామనాథం,కామల్ల సుకన్య,పెమ్మ గాని వెంకటేశ్వర్లు,కడప రజిత, సిబ్బంది పాలేలి అంజయ్య,నకరికంటి సాయిలు,హరీష్, శ్రీను,మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లందరికీ హెల్త్ కార్డులు అమలు చేయాలి

నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త

ఆమోదించడం లేదని ప్రభుత్వం వెంటనే పెన్షనర్లందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య డిమాండ్ చేశారు, ఆయన శుక్రవారంనేరేడుచర్లలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో పెన్షనర్ పితామహుడు డిఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హెల్త్ కార్డులు అమలులో లేకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు లక్షలు వెచ్చించి వైద్య సదుపాయం పొందలేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, హెల్త్ కార్డులు అమలు చేసినట్లయితే నెలవారీగా తమ వేతనం నుండి ఒక శాతం విరాళంగా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు, చరిత్రలో ఎన్నడులేని విధంగా ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీఏ పెంచాలని కోరారు, మార్చి వరకు పెన్షనర్ల సమస్యలు పరిష్కరించినట్లయితే సమస్యల సాధన కోసం ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టనున్నట్లు హెచ్చరించారు, మార్చి 2 వ వారంలో కోదాడలో విశ్రాంత ఉద్యోగులకు క్రీడలు సాంస్క ృతిక పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలో విశ్రాంత ఉద్యోగులకు 200 పక్క భవనాలు నిర్మించినట్లు, సూర్యాపేట జిల్లాలో 13 కమిటీలకు కాను 10 పక్కా భవనాలు నిర్మించినట్లు తెలిపారు, విశ్రాంత ఉద్యోగులు హక్కులతో పాటు సమాజా సేవలో ముందుంటామని, సమాజంలోని పేదవారికి అన్నదానము వస్త్రధానము చేస్తున్నట్లు, నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్నట్లు, రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు, అనంతరం పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ పెన్షన్ దారులు నరజాల కృష్ణారావు, నరజల శకుంతల, చింతల మల్లయ్యలను, జనవరిలో జన్మించిన వారి కి శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు, ఈ సమావేశంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, మండల గౌరవ అధ్యక్షుడు చావా వీరభద్రరావు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కార్యదర్శిపోతుగంటిసత్యనారాయణ, కోశాధికారి జి సుభాష్ చంద్రబోస్, జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా కౌన్సిలర్లు జిలకర రామస్వామి ,జిల్లా రెడ్డి వీరారెడ్డి, భవన నిర్మాణ కమిటీ అసోసియేట్ అధ్యక్షుడు కొప్పుల రంగారెడ్డి, కార్యదర్శి బండి బుద్ధారెడ్డి, పో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, మోత్కూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన డా॥ఉబ్బు నర్సింహా నల్లగొండ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు ఎంపిక కావడం హర్షనీయమని పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను ఘనంగా సత్కరించారు. వైద్య వృత్తితో పాటు సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మ్మార్పీఎస్ నాయకులు బోయ దేవేందర్, ఆరుట్ల లింగస్వామి, బోయ రాము, బోయ లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, కత్తుల రవి, ఆరుట్ల నరేష్, ఊదరి నర్సింహా, ఊదరి మహేష్, ఆరుట్ల నరేష్, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఊదరి శ్రీనివాస్, బోదుల లింగస్వామి, ఊదరి రాకేష్, ఆరుట్ల విగ్నేష్ తదితరులున్నారు.

## పౌర్ణమి ఫోక్ టీవీ నృత్యశాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర్ణమి ఫోక్ టీవీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్యశాలను మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటత్లాడుతూ నృత్యాలను చౌటుప్పల్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నృత్యశాల వ్యవస్థాపకులు ఆకుల శ్రీకాంత్‌రెడ్డి, ధీరజ్, నాయకులు పబ్బు రాజుగౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, సుర్వి నర్సింహా, బోయ దేవేందర్, దుబ్బాక ఆకాష్‌రెడ్డి, గంట్ల శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

## నూతన ఎంపిటిసి స్థానం కోసం ఎంపిడిఓకు వినతి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 31 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమ్మాపురం గ్రామ ఎంపిటిసి పరిధి నుంచి రాచకొండ, కడీలబావితండా, తుంబావితండ, వెంకంబావితండాలను కలిపి నూతన ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా గ్రామాల నాయకులు శుక్రవారం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి నోముల మాధవరెడ్డి, బాలు నాయక్, గోవర్ధన్ నాయక్, కరంటోతు రమేష్ నాయక్, రవీందర్ నాయక్, ప్రజ్ఞా నాయక్, లచ్చు నాయక్, నాగరాజు, కె.శ్రీను, మోతీయా నాయక్, రాజు నాయక్, గన్నా నాయక్, సిద్దు నాయక్ తదితరులున్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

*నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పరసు రాంబాబు ఆదేశించారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టి అనంతరం వార్డు అధికారులు మెప్మా సిబ్బంది కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇంటి పన్ను వసూళ్లు, ఎల్ఆర్ఎస్, పారిశుద్ధంపై పలు సూచనలు ఇచ్చి మెరుగైన సేవలందించాలని తెలిపారు, ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు

## సోమప్పలో లడ్డు కొబ్బరికాయల వేలం 1.90 లక్షలు

*నేరేడుచర్ల జనవరి 31 ప్రభాతవార్త*

నేరడుచర్ల మండలంలోని చారిత్రాత్మకశ్రీ సోమప్ప సోమేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వేలంపాటలో లడ్డు, కొబ్బరికాయలకు ఒక లక్ష 90 వేల రూపాయల ఆదాయం సమకూరింది, వేలం పాటల లడ్డు గడ్డం శ్రీనివాస్ రెడ్డి 85 వేల రూపాయలు కొబ్బరికాయలు సిహెచ్ ఉపేందర్ 105000 వేలం పాటలో దక్కించుకున్నారు , ఈ బహిరంగ వేలం లో పర్యవేక్షణ అధికారి ఎన్.శంబి రెడ్డి , దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ వైస్ చైర్మన్ ప్రొడంగి లక్ష్మయ్య డైరెక్టర్లు పెండం సైదులు పగిడి మల్సూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి సోమవారం నాయకులు ఎస్ కె రహీం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ అజయ్ మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి కృష్ణారావు వెంకయ్య సైదులు గోవర్ధన్ రవి సోందు భుజంగరావు అజిత్ కరుణాకర్ మన్నయ్య శ్రీను రంగప్ప శ్రీనివాసు వెంకన్న విజయ్ సత్తార్ లక్ష్మణ్ యశ్వంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షలు

*నేరేడుచర్ల జనవరి 31 ప్రభాత వార్త*



భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షలను శుక్రవారం నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు, ఈ పోటీపరీక్షలో ప్రథమస్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్న విద్యార్థినిఎస్ గీతిక ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థినిడి ప్రణవి మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థి రాకేష్ లు సాధించగా విజేతలకు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి లు అందజేశారు, అనంతరం నారాయణ విద్యాసంస్థల జిఎంలుదొంతిరెడ్డివెంకటరమణారెడ్డి,కరుణాకర్ రెడ్డి మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి చదువుచున్న 250 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, ఏం సైదులు, వై కృష్ణయ్య, కొండయ్య, మాధవి, భానుమతి, రషీద్ ఖాన్ ,నారాయణమ్మ, శ్రీనివాసరావు, శ్యాంసుందర్, విజయ్, సోమయ్య రషీద్ ఖాన్ నరసింహారావు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ భారత్ పర్వ్‌లో పాల్గొన్న డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త:*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎర్రకోట ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన భారత్ పర్వ్‌లో మహబూబాబాద్ డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలో తెలంగాణ శకటం, తెలంగాణ టూరిజం పెవిలియన్, ఫుడ్ కోర్టు, రాజ్ గోండ్ గిరిజనుల గుస్సాడి, పేరిణి తాండవం, కొమ్ముకోయ ప్రదర్శన జరిగిందన్నారు. పాలించిందని, కాకతీయ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం 1213లోవారసత్వ సంపదగా ప్రకటించిందని గుర్తుచేశారు.

## సంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ గా శ్రీకాంత్

*తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త.*



తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా టీం లీడర్ గా పాలకుర్తి శ్రీకాంత్ శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీకాంత్ ను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికకు సహకరించిన సాంస్కృతిక సారధి కళాకారులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. కాటి నాగరాజు. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నేమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. ఎన్నికల సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## యాదగిరి తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ యాదగిరి

*. తిరుమలగిరి జనవరి 31 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ యన మణుగూరు మున్సి పాలి టీలో పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు వచ్చారు ఇక్కడ పని చేసిన వెంకట మణికరణ జిహెచ్ఎంసి కి బదిలీ అయ్యారు. ఈయన 40 రోజులకే బదిలీ అవ్వడం ఆంతర్యం ఏమిటని మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది మున్సి పాలిటీ ఏర్పడనుండి ఇప్పటివరకు అందరూ ఇన్చార్జి కమిషనర్లే వస్తున్నారని ప్రజలలో చర్చగా మారింది ఈసారైనా ఈయన పూర్తి స్థాయిలో ఉంటాడని మున్సిపాలిటీలో చర్చ జరుగుతుంది

## కేంద్రబడ్జెట్‌లో బిసిలకు లక్షకోట్లు కేటాయించాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి31,ప్రభాతవార్త:*

కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు లక్ష కోట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో సగానికిపైగా వెన్నుముకగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలను ఓటు బ్యాంకుగానే చేస్తున్న ప్రభుత్వాలు ఇకనైనా కళ్లు తెరవాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో బిసిలకు లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిసి బ్యాంకు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పనకై తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ లోటును తక్షణమే పూరించి బిసిల అభ్యున్నతికి పాటుపడాల్సిన బాధ్యత బిసి ప్రధానమంత్రిదని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు అన్ని హక్కులు కల్పించాలని అన్నారు. ఏది ఏమైనా బిసిలు తమ హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిసిలు ఒకరికొకరు సహకరించుకొని విజయం సాదించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కమ్మగాని కృష్ణమూర్తి, నలమాస సాయి, చిత్తారి సోమన్న, పురుషోత్తం, సాయికిరణ్, మల్లేష్, శంతన్, హన్మంతు, బాలరాజు, లాలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

*ప్ర్ర మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త:*

మహబూ బాబాద్ పట్టణంలోని స్థానిక అమర వీరుల స్థూపం వద్ద సామాజిక చైతన్య వేధిక,దళిత గిరిజన సంఘాలతో గద్ధర జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా భారతదేశంలో దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం దేశమంతా తిరిగి చైతన్యపరిచి హక్కుల సాధన కోసం తన ఆటపాటతో లక్షలాది మందిని కదిలించిన గొప్ప ప్రజా యుద్ధనౌక గద్ధర్ అని తన ఉద్యోగాన్ని సైతం వదిలి ఉద్యమాన్ని నడిపిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆనంద్, దుడ్డెల రామ్మూర్తి, పైండ్ల యాకయ్య, సామ పాపయ్య, శశికుమార్, హన్మంతు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎ.ఎల్)న్యూడెమోక్రసిలోకి చేరికలు

*మహబూబాబాద్ రూరల్,జనవరి31,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని కంబాలపల్లి గ్రామంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీలోకి అఖిల భారత రైతుకూలీ సంఘం చంద్రన్నవర్గం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె బాబన్నతో పాటు 23కుటుంబాలు న్యూడెమోక్రసి పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సమయంలో చేరారు. ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో పార్లమెంట్ పాసిజం అమలు చేస్తూ రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఈ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా పోరాటాలను ఉద్యమాలను నిర్మిస్తున్న రైతాంగంపై కార్మికవర్గం విప్లవకారులపై తీవ్ర నిర్భంధకాండ కొనసాగిస్తున్నామన్నారు. విప్లవకారుల ఐక్యతతోనే దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం సాదించవచ్చుని అప్పుడు మాత్రమే భారత ప్రజలకు విముక్తి దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నందగిరి వెంకటేశ్వర్లు, గుజ్జు దేవేందర్, శ్రీధర్, లింగన్న, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

**-జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తప్పనిసరి అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం పదవీవిరమణ పొందిన ఎస్సై భీమారెడ్డి, ఏఎస్సై తారాచంద్‌లకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 40సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకొని కానిస్టేబుల్ నుండి ఎస్సై, ఏఎస్సై వరకు పదోన్నతి పొందిన ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. పదవీ విరమణ పొందిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సీఐ దేవేందర్, ఆర్.ఐ నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

## సారాయి విక్రయించినందుకు 50వేల జరిమానా

*మహబూబాబాద్,జనవరి31,ప్రభాతవార్త:*

మండలంలోని అనంతారానికి చెందిన ఎడ్ల పగడయ్య గతంలో సారాయి రవాణా చేస్తూ పట్టుపడగా అతనిపై కేసు నమోదు చేసి తహశీల్దారు బైండోవర్ చేశారు. అతను మరల సారాయితో పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేసి తహశీల్దారు ఎదుట హాజరుపర్చగా తహశీల్దారు భగవాన్‌రెడ్డి అతనికి రూ.50వేల జరిమానా విదించినట్లు ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపారు.



# ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) విద్యార్థులు ఉన్నత ఆశయం తో చదివి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఇమంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకి వడ్డించే మధ్యాహ్న భోజన నాణ్యతను అలాగే మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి వారితో ముచ్చటిస్తూ సహపంక్తి భోజనం చేశారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుంది, ఏమేమి మీకు వడ్డిస్తున్నారు అనే వివరాలు విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యార్థులు ఏవిధంగా చదవాలి, పరీక్షలు ఎలా రాయాలని పలు సూచనలు విద్యార్థులకు కలెక్టర్ చేశారు . తదుపరి పాఠశాలలో నిర్వహిస్తున్న కెరియర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ఉన్నత పాఠశాలకు సంబంధించి హాజరవుతున్న యాక్టివ్ టీచర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో స్ఫూర్తిని నింపారు. పదో తరగతి విద్యార్థులకు సరియైన మార్గ నిర్దేశం చేయవలసిందిగా ,చక్కని సలహాలు ఇవ్వాల్సిందిగా, విద్యార్థుల్లో దాగి ఉన్న భయాన్ని తొలగించాలని ఒత్తిడిని గుర్తించి పరిష్కరించాలని భవిష్యత్తులో వారు స్థిరపడేలా సరియైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు రానున్న 50 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి జిపిఎతో పాటు నాణ్యమైన ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చక్కటి ప్రతిభ గల వారని వారి ప్రతిభకు తగ్గ ఫలితాలు విద్యార్థుల ఫలితాల ద్వారా ప్రస్ఫుటం కావాలని సూచించారు. పదవతరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానం లో ఉంచేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ప్రేరణ ఇచ్చే క్రమంలో అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి సహకారంతో, మార్గ నిర్దేశకత్వంలో ఒక జిల్లా కలెక్టర్ గా జీవితంలో స్థిరపడడానికి కారణమయ్యారని కావున విద్యార్థి బావి జీవితానికి ఉపాధ్యాయుడు పాత్ర ఎంత ప్రధానమైనదనే విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ , క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రిన్సిపాల్ బి.రమేష్ రిసోర్స్ పర్సన్స్ మారం పవిత్ర, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు , జాఫర్ , రమేష్ బాబు ,చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి ఆగుతున్న వేతనాలు

## నిరసన బాటలో చిరుద్యోగులు

## కనికరం చూపని అధికార యంత్రాంగం





భువనగిరి జనవరి 31 ప్రభాతవార్త

దినం పనిచేస్తే పూట గడవని చిరు ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు నిలిచిపోతుండడంతో అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొన్నది .గత రెడు దశాబ్దాలుగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ జీవన పోరాటం కొనసాగిస్తున్న ఈజీఎస్ సిబ్బందికి గత మూడు మాసాలుగా వేతనాలు చెల్లింపులు నిలిచిపోయాయి .దీంతో చేతిలో చిల్లిగవ్వలేక దొరికిన చోటల్లా అప్పులు, సప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఒకవైపు ఇంటి అద్దెలు కట్టుకోలేక ,మరోవైపు పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక కన్నీళ్ళ సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు .2005 సంవత్సరంలో రూపుదిద్దుకున్న ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ చిరుద్యోగాన్నీ నమ్ముకుని బతుకు పోరాటం కొనసాగిస్తున్న ఉపాది హామీ సిబ్బందికి కనీసం ఉద్యోగ భద్రతలేకుండా పోవడంతో పాటు వచ్చే కొద్దిపాటి వేతనాలు సైతం నెలల తరబడి నిలిపి వేస్తుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక కుటుంబాలు అర్ధాకాలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొన్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండల పరిధిలో గల 421 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి .మరో రెండు మాసాల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న తరుణంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు వలసలు పోకుండా నివారించి అందుబాటులోనే ఉపాధి కల్పించాలనే బృహత్కర లక్ష్యాన్ని చేదించడానికి ఈజిఎ స్ లో పనిచేసే క్షేత్ర సహాయ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారు .దీంతోపాటు ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలో ఉపాది హామీ పథకం సిబ్బందిదే కీలక పాత్ర. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీ ల స్కీముల అమలులో భాగంగా నాలుగు పథకాలలో లబ్ధిదారులను గుర్తించడంలో ఉపాధి హామీ సిబ్బంది రాత్రింబవళ్లు కంటిమీద కునుకు పాటు లేకుండా శ్రమించారు .కనీసం కార్యాలయా లకు వచ్చే ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ పోసుకోలేని దుస్థితి నెలకొన్నది .. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు పథకాల్లో అత్యంత కీలకమైన పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకమే. ఇంతటి ప్రాధాన్యత కలిగిన పథకాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసే ఉపాది హామీ సిబ్బందికే నెలల తరబడి వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం నుంచి సానుకూలత లేకపోతున్నాడంతో చిరు ఉద్యోగులు నిరసన బాట పట్టారు. ఫిబ్రవరి 12 లోపు బకాయి వేతనాలు చెల్లింపుల తో పాటు తమకు ఉద్యోగ భద్రత కల్పించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేస్తుండడంతో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల్లో ఒకటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.ఈ కార్యక్రమం సైతం అర్ధాంతరంగా ఆగిపోయే ప్రమాదం నెలకొన్నది. ఈనెల 21 నుంచి 24 వరకు స్వీకరించిన గ్రామసభల్లో ఆత్మీయ భరోసా కింద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 49,222 దరఖాస్తులు ఆత్మీయ భరోసా కింద రాగ అందులో నల్గొండ జిల్లాలో 15,485 సూర్యాపేట జిల్లాలో 22186 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11551 మంది లబ్ధిదారులను ఆత్మీయ భరోసా కింద దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరిని క్షేత్రస్థాయిలోని ఉపాధి హామీ సిబ్బంది గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్షేత్రస్థాయిలో చేతినిండా ఉపాధి కల్పించి వలసలు నివారించడానికి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ఉపాధి హామీ పథకాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి నెలల తరబడి వేతనాలు దిక్కుమొక్కు లేకుండా పోవడంతో వారిపై ఆధారపడ్డ కుటుంబాలు దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. వాస్తవంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఉపాధి హామీ పథకం కింద 7,65,620కుటుంబాలకు సుమారుగా 15 లక్షల 98వేల127 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఇందులో సూర్యాపేట జిల్లాలో 2,62,632 కుటుంబాలకు 5,70,256 కూలీలకు, అదే నల్లగొండ జిల్లాలో 3,59,768 కుటుంబాలకు 7,64,390 మంది కూలీలకు, అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,43,221 కుటుంబాలకు రెండు లక్షల 63వేల481 మంది కూలీలకు చేతినిండా ఉపాధి హామీ పథకం కింద ఈజీఎస్ సిబ్బంది పనులు కల్పిస్తున్నారు.

# సందడి చేసిన సందీప్‌కిషన్

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూదాన్‌పోచంపల్లి మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో గురువారం సినిమా షూటింగ్ జరిగింది. ఈ షూటింగ్‌లో హీరో సందీప్ కిషన్ సందడి చేశారు. విషయం తెలుసుకున్న మండల వాసులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి షూటింగ్‌ను వీక్షించారు. కాగా ప్రజలు సినిమా పేరును అడగగా సమాధానం చెప్పడానికి టెక్నీషియన్‌లు సానుకూలంగా నిరాకరించారు. అనంతరం కొందరు సందీప్‌కిషన్ అభిమానులు సెల్ఫీలు దిగారు. పోచంపల్లిలోని పంటలతో కూడిన పచ్చని వాతావరణం తమనే ఎంతో ఆకట్టుకుందని, ఈ ప్రదేశం సినిమాలోని కథకు సరితూగుతుందని భావించి షూటింగ్ చేయడానికి వచ్చామని చిత్రపరిశ్రమ ప్రముఖులు వెల్లడించారు. సందీప్‌కిషన్ వెంట బజర్ధస్త్ ఫేమ్‌లోని ప్రముఖులు కూడా ఉండడంతో అభిమానులు చూసేందుకు పోటెత్తారు. దీంతో పోచంపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**కొండమల్ల రవి.**

మిర్యాలగూడ. జనవరి 31 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ తహ్ సిల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న నూనె ప్రవీణ్ కుమార్ అధికారుల పని ఒత్తిడి వల్ల ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్, నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి కోరారు. శుక్రవారం దీనిపై ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా పాలన పేరుతో వస్తున్న దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ, పరిశీలన చేయాలంటూ అధికారులు విధించిన లక్ష్యాలను నెరవేర్చడంలో నిద్రాహారాలు మాన్పించి కిందిస్థాయి ఉద్యోగులతో పనులు చేస్తూ పని భారం మోపిన కారణంగా బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. కుటుంబ పోషణలో వారికి అండగా ఉంటూ అర్ధాంతరంగా ఆత్మహత్యకు పాల్పడిన మృతుని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. డిసెంబర్ 30 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు స/శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

